




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

ఆదివారం 25 మే 2025

పేజీలు - 11


## 'మహా' భద్రతా ఏర్పాట్లు

### పరిశీలించిన రాష్ట్ర డిజిపి

### పోలీస్ అధికారులతో సమీక్ష



కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్

ఈ నెల 27, 28, 29 తేదీలలో సి.కె దిన్నె పరిధిలోని పబ్బాపురం లో జరగనున్న 'మహానాడు' నేపథ్యంలో రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, అడిషనల్ డీజీ (లా అండ్ ఆర్డర్) ఎన్.మధుసూదన్ రెడ్డి శనివారం వేదిక వద్ద భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు. పార్కింగ్ ప్రదేశాలు, ప్రధాన వేదిక, ఫుడ్ కోర్ట్‌ల వద్ద చేపట్టాల్సిన బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వ ర్తించాలని పోలీస్ అధికారులకు వారు సూ చించారు. 'మహానాడు' కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు రానున్న నేపథ్యంలో ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బంది

..మిగతా 2పేజీలో

### చిన్నారిపై అఘాయిత్యం

## బాధాకరం

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

వార్త 2పేజీలో



# జోరు.. జోరు.. మహా జోరు!

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

కడప గడపలో తొలిసారిగా 27, 28, 29 తేదీల్లో నిర్వహించే మహానాడును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. కనీవినీ ఎరుగని రీతిలో మహానాడును విజయవంతం చేయాలని టీడీపీ నేతలు నిర్ణయించారు. ప్రతి టీడీపీ కార్యకర్త గుండెలు ఉప్పొంగేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. కమలాపురం నియోజక వర్గంలోని చింతకొమ్మదిన్నె మండలం పబ్బాపురంలో ఏర్పాటు చేసిన మహానాడు ప్రాంగణంలో ఇప్పటికే 80 శాతం పూర్తయ్యాయి. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో కలిసి కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి పనులు పర్యవేక్షిస్తున్నారు. నిర్ధిష్ట సమయంలోపు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతినిధులకు వసతి, ఏర్పాట్లు, భోజనం, ట్రాఫిక్‌లేకుండా చేయడం.. ఇలా అన్ని విషయాల్లో కడప మహానాడు 'న భూతో..న భవిష్యతి' అనేరీతిలో నిర్వహించాలని టీడీపీ అధిష్టానం నిర్ణయించింది.

మరో 48 గంటల్లో మహానాడు ప్రారంభం కానున్న నేపథ్యంలో కడప పసుపుమయంగా మారింది. ఇప్పటికే నగరంలోని అన్ని ప్రధాన సర్కిళ్ళలో పసుపు తోరణాలు ఏర్పాటవుతున్నాయి. రాజంపేట, కడప రహదారి, కడప-మైదుకూరు, కడప-కమలాపురం రింగురోడ్డు చుట్టూ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఫోటోలతో ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి అభిమానులు ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీలు దర్శనమిస్తున్నాయి. ఎమ్మెల్యే మాధవిరెడ్డి సారధ్యంలో కడప నగరంలోని కూడళ్లన్నీ పసుపుమయం చేస్తున్నారు.

- చరిత్రలో నిలిచేలా కడప మహానాడు
- వసతి,ఏర్పాట్లు, భోజనం అన్నింటా ప్రత్యేకత చాటేలా
- నేడు పనులు పూర్తయ్యేలా చర్యలు
- ఏర్పాట్లపై టీడీపీ నేతల ఉన్నతస్థాయి సమీక్ష
- పనులను పరిశీలించిన మంత్రి కొల్లు, ఎమ్మెల్యే పుత్తా చైతన్య

వార్త 2పేజీలో





# ఘాట్‌లో ఘోర ప్రమాదం

## లారీ-కారు ఢీ.. నలుగురు మృతి

కడప క్రైమ్ - మేజర్‌న్యూస్

కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలం గువ్వలచెరువు ఘాట్ రోడ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. లారీ, కారు ఢీకొన్న ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. రాయచోటి నుంచి కడపకు కారులో వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. గువ్వలచెరువు ఘాట్ రోడ్డు వద్దకు కారు రాగానే వెనుక వైపు నుంచి లారీ అతివేగంగా ఢీకొంది. ఆ వేగానికి లారీ కారుపై పడడంతో కారులో ఉన్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందడంపై రాష్ట్ర ప్రభుత్వం విచారం వ్యక్తం చేసింది. సీఎం చంద్రబాబు ప్రమాద ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

2లో

# జోరు..జోరు.. మహాజోరు





(కడప బ్యూరో - మేజర్‌న్యూస్)

మహానాడుకు గడువు దగ్గర పడుతుండడంతో ఏర్పాట్లను పరిశీలించేందుకు శనివారం కడపలోని గెస్ట్‌హౌస్‌లో ఏర్పాట్లపై ఉమ్మడి జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. పల్లా నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో పోలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డితో పాటు మంత్రులు అనగాని సత్యప్రసాద్, గుండు సంధ్యా రాణి, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్ధన్ రెడ్డి, జోనల్ ఇంఛార్జి బీద రవిచంద్ర, బీటీ నాయుడు, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి, ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, నంద్యాల వరదరాజులరెడ్డి, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, పోరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి(బీటెక్ రవి), కోడూరు ముక్కా రూపానంద రెడ్డి, సి.భూపేష్ సుబ్బరామిరెడ్డి, బద్వేల్ రితేష్‌రెడ్డి, డీసీసీ బ్యాంకు చైర్మన్ సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొని మహానాడు విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయంపై చర్చించారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని సంకల్పించారు. ఆయా నేతలు సభ్యులుగా ఉన్న కమిటీలపై నేతలు కూలంకుషంగా సమీక్షించారు. ఇప్పటికే 80 శాతంపైగా పనులు పూర్తయ్యాయిని, మిగిలిన పనులు రేపటి లోపు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. తొలి రెండురోజులు 27, 28 తేదీల్లో నిర్వహించే ప్రతినిధుల సమావేశానికి 23వేల మంది హాజరు కానున్నారు. ఆ సమావేశ వేదిక పనులు చివరి దశకు చేరుకున్నాయి. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్‌లు 27వ తేదీ ఉదయమే మహానాడు ప్రాంగణానికి చేరుకునే అవకాశం ఉందని నేతలు అభిప్రాయపడ్డారు. ఇరువురు నేతలు మూడురోజుల పాటు ఇక్కడే బస చేయనున్నారు. దీంతో సీఎం క్యాంపు కార్యాలయ వేదికను నిర్మిస్తున్నారు. ఇక ఇతర నేతలతో చర్చించేందుకు అనువుగా వీఐపీల విడిది కేంద్రాలను కూడా ఏర్పాటు చేశారు. భోజనశాల, ఎగ్జిబిషన్, రక్తదాన శిభిరం పనులన్నీ కూడా దాదాపు పూర్తికావచ్చాయి. ఇక ప్రధాన వేదిక పనులు ముగింపు దశలో ఉన్నాయి. ఇక ప్రతినిధులకు భోజన ఏర్పాట్లపై నేతలు చర్చించారు. వంటశాలలకు అవసరమైన సామాగ్రి నేడు చేర వేయనున్నారు. సుదూర ప్రాంతాలనుంచి మహానాడుకు వచ్చే తెలుగుదేశం పార్టీ శ్రేణులకు అవసరమైన రుచికరమైన వంటకాలను సిద్ధం చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల రుచులను అందుబాటులో ఉంచనున్నారు. కడప జిల్లా అతిధ్యం అధరహో అనేలా జిల్లా నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు. సాంప్రదాయ వంటకాలున్నా..ఏరోజు ఏ ప్రత్యేక వంటకం సిద్ధం చేయాలి అనేదానిపై మెనూ ఖరారు కాలేదు. దీనిపై కొంత చర్చ జరుగుతోంది. ఈ మహాసభను చారిత్రాత్మకంగా మార్చాలని ఇప్పటికే కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి పిలుపునిచ్చారు. అధినేత సీఎం చంద్రబాబు, మంత్రి నారాలోకేష్ అదేశాలకు అనుగుణంగా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర మంత్రులతో కలిసి మహానాడు పనుల్లో ఎమ్మెల్యే చైతన్య కీలకంగా వ్యవహరిస్తున్నారు. మరో వైపు జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి సైతం నేతలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారు.

**పనులను పరిశీలించిన మంత్రి కొల్లు..**

మహానాడు ఏర్పాట్లను మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, టీడీపీ సీనియర్ నాయకులు దేవినేని ఉమ, ఐటీడీపీ రాష్ట్ర అధ్యక్షులు చింతకాయల విజయ్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రణవ గోపాల్ తదితర నేతలు పరిశీలించారు. శనివారం సాయంత్రం ప్రాంగణానికి చేరుకుని పనుల పురోగతిపై నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. వేగవంతంగా పూర్తి చేసేందుకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.

**నగర సర్కిళ్ళన్ని పసుపుమయం..**

ఇక చివరి రోజున ఐదు లక్షల మందితో బహిరంగసభ నిర్వహించాలని అధిష్టానం భావిస్తోంది. అందుకు తగ్గట్లే రాయలసీమ జిల్లాల నుంచి జనసమీకరణ జరుగుతోంది. ఇప్పటికే కడప జిల్లా నేతలు ఎవరికి వారుగా బాధ్యతగా తీసుకుని భారీగా జనసమీకరణకు రంగంలోకి దిగారు. మరో 48 గంటల్లో మహానాడు ప్రారంభం కానున్న నేపథ్యంలో కడప పసుపుమయంగా మారింది. ఇప్పటికే నగరంలోని అన్ని ప్రధాన సర్కిళ్ళలో పసుపు తోరణాలు ఏర్పాటవుతున్నాయి. రాజంపేట, కడప రహదారి, కడప-మైదుకూరు, కడప-కమలాపురం రింగురోడ్డు చుట్టూ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఫోటోలతో ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి అభిమానులు ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీలు దర్శనమిస్తున్నాయి. ఎమ్మెల్యే మాధవిరెడ్డి సారధ్యంలో కడప నగరంలోని కూడళ్లన్నీ పసుపుమయం చేస్తున్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం.. నలుగురు మృతి



**కడప క్రైమ్ - మేజర్‌న్యూస్**

కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలం గువ్వలచెరువు ఘాట్ రోడ్ లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. లారీ, కారు ఢీకొన్న ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. రాయచోటి నుంచి కడపకు కారులో వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. గువ్వలచెరువు ఘాట్ రోడ్డు వద్దకు కారు రాగానే వెనుక వైపు నుంచి లారీ అతివేగంగా ఢీకొంది. ఆ వేగానికి లారీ కారుపై పడడంతో కారులో ఉన్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు శ్రీకాంత్, శిరీష్, హర్షిణి, రిషి గా పోలీసులు తెలిపారు. కారుపై పడ్డ లారీని తీసేందుకు దాదాపు రెండు గంటలకు పైగా శ్రమించారు. మొత్తం 7 మంది కారులో ఉన్నట్లు తెలుస్తోంది. ఘాట్ రోడ్డులోని నాలుగో మలుపు వద్ద ఈ ప్రమాదం చోటు చేసుకుంది. పెద్ద శబ్ధంతో ప్రమాదం జరగడంతో స్థానికులు గమనించి వాహనాల వద్దకు పరుగులు తీశారు. అలాగే పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. లారీ ఢీకొనడంతో కారులో ఉన్నవారు అందులోకి చిక్కుకుపోయారు. దీంతో పోలీసులు, స్థానికులు కలిసి వారిని కారులో నుంచి బయటకు తీశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా చనిపోయిన వారిలో భార్యాభర్తలు శ్రీకాంత్ రెడ్డి, శిరీషతోపాటు కుమార్తె శీర్షిక, మరో మహిళ హర్షిణి ఉన్నారు. బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న శ్రీకాంత్ రెడ్డి, బద్వేలు మండలం చిన్నపుస్తాయపల్లెలో పోలేరమ్మ జాతరలో పాల్గొనడానికి వస్తున్న సందర్భంగా ఘాట్‌లో ప్రమాదం సంభవించి కుటుంబం మృత్యువాత పడింది. కారుపైన అధికలోడు ఉన్న లారీ ఉండటంతో వాటిని తొలగించడానికి రెండు గంటల సమయం పట్టింది. కారులో ఉన్న మృతదేహాలను అతికష్టం మీద బయటికి తీశారు. లారీ డ్రైవర్ కూడా గాయపడ్డారు. అతివేగమే ప్రమాదానికి కారణం అని పోలీసులు నిర్ధారించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఇటీవల గువ్వలచెరువు ఘాట్‌లో జరిగిన ప్రమాదానికి డ్రైవర్ నిర్లక్ష్యమే కారణం అని అధికారులు నిర్ధారణకు వచ్చారు. రాయచోటి ఘాట్‌లో కడపకు కిందికి వాహనాలు దిగాలంటే మలుపులు చాలా ప్రమాదంగా మారాయి. నాల్గో మలుపు వద్ద మూడు రోజుల కిందటే ప్రైవేటు బస్సు దూసుకెళ్లి కష్టం మీద మట్టిదిబ్బలో నిలబడి పోయింది. ఇది మరవకముందే ఇవాళ అదే ప్రాంతంలో కారును లారీ ఢీకొని నలుగురు చనిపోవడం గమనార్హం. ఘాట్‌పై నుంచి కిందికి వచ్చే సమయంలో మట్టిదిబ్బలు మాత్రమే మలుపునకు అడ్డుగా ఉన్నాయి. వేగంగా వస్తే మట్టిదిబ్బలు దాటి వాహనాలు లోయలోకి పడిన సందర్భాలు చాలా ఉన్నాయి. ఇక్కడ శాశ్వతంగా రక్షణ గోడ నిర్మించాలనే ప్రతిపాదన ఉన్నా ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఈ ప్రమాదం సంభవించడంతో రెండు గంటల పాటు ఘాట్?లో వాహనాలు నిలిచిపోయాయి. మృతదేహాలను బయటికి తీసిన తర్వాత వాహనాలను పంపించివేశారు.

**విచారం వ్యక్తం చేసిన చంద్రబాబు..**

ఘాట్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందడంపై రాష్ట్ర ప్రభుత్వం విచారం వ్యక్తం చేసింది. సీఎం చంద్రబాబు ప్రమాద ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోనే ఉన్న మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, బీసీ జనార్ధన్ రెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించారు. రిమ్స్‌లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**ఘటనపై మంత్రుల దిగ్భ్రాంతి..**

గువ్వల చెరువు ఘాట్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదంపై జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తామని వేరువేరు ప్రకటనల్లో తెలిపారు. ప్రమాదంపై మంత్రి సవిత ఎస్పీ అశోక్ కుమార్ తో ఫోన్ లో మాట్లాడి ఆరా తీశారు. ప్రయాణికుల రోడ్డు భద్రత నియమాలు విధిగా పాటించాలని కోరుతూనే రోడ్డు ప్రయాణాలలో భద్రత కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు మంత్రులు ఆదేశాలు జారీ చేశారు. తరచుగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న ప్రాంతాలను.. డేంజర్ స్పాట్ లుగా గుర్తించి ప్రయాణికులను అప్రమత్తం చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు మంత్రులు సూచించారు.

## మహా' భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన రాష్ట్ర డీజీపీ

(మొదటి పేజీ తరువాయి)



లేకుండా చూడాల న్నారు. కర్నూలు రేంజ్ డీఐజీ డా.కోయ ప్రవీణ్, అనంతపురము రేంజ్ డీఐజీ డా.షెముషి బాజ్ పేయి, కడప జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు, నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీశ్, గుంతకల్ రైల్వే ఎస్పీ రాహుల్ మీనా, అదనపు ఎస్పీ (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, జిల్లా, ఇతర జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**భద్రతా ఏర్పాట్లపై సమీక్ష సమావేశం..**

మహానాడు వేదిక ప్రాంగణ పరిశీలన అనంతరం రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పోలీస్ అధికారులతో జిల్లా పోలీస్ కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ పలు అంశాలపై పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. 'మహానాడు' కు పలువురు వి.వి.ఐ.పిలు, వి.ఐ.పిలు, పెద్ద ఎత్తున ప్రజలు రానున్న నేపథ్యంలో ట్రాఫిక్ పరంగా ఎటువంటి అవాంతరాలు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, పార్కింగ్ ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. సామాన్య ప్రజలకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్‌ను ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వెళ్లేలా మళ్లించాలని ఆదేశించారు. పకడ్బందీగా రూట్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీస్ అధికారులకు కేటాయించిన విధులను అప్రమత్తంగా ఉంటూ నిర్వర్తించాల న్నారు. ఈ సమావేశంలో మహానాడు విధులకు హాజరయ్యే పోలీస్ ఉన్నతాధికారులంతా హాజరయ్యారు.

## చిన్నారిపై అఘాయిత్యం బాధాకరం



**జమ్మలమడుగు - మేజర్‌న్యూస్** : మైలవరం మండలం ఎ. కంబాలదిన్నె గ్రామంలో చిన్నారిపై జరిగిన అఘాయిత్యం అత్యంత బాధాకరం అని అందుకు కరకులైనవారిని చట్టపరంగా శిక్షించడంతో పాటు.. బాధితురాలి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శనివారం పోస్టుమార్టం నిమిత్తం జమ్మలమడుగు ఏరియా ఆసుపత్రి మార్చురీకి వచ్చిన.. చిన్నారి మృత దేహాన్ని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించి అక్కడికి వచ్చిన చిన్నారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. చిన్నారి హత్యకు దారితీసిన నేపథ్యం తదితర కారణాలను అడిగి తెలుసుకుని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బంధువుల వివాహ శుభకార్యానికి వచ్చిన కుటుంబానికి ఇలాంటి సంఘటన ఎదురవ్వడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రొద్దు టూరు మండలం అమృతా నగర్ లో నివాసం ఉంటున్న మృతురాలైన చిన్నారి (3) కుటుంబ సభ్యులు.. తమ బంధువుల వివాహానికి హాజర య్యేందుకు మైలవరం మండలం ఏ. కంబాలదిన్నె గ్రామనికి వెళ్లడం, అక్కడ అపరిచిత యువకుని చేతిలో చిన్నారి ప్రాణాలు కోల్పోవడం.. చాలా బాధాకరం అన్నారు. రెవెన్యూ, పోలీసు యంత్రాంగం ద్వారా చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడిన వారిపై చట్టపరంగా ప్రభుత్వం చర్యలు తీసుకుని శిక్షించడం జరుగుతుందన్నారు. చిన్నారి మృతదేశాన్ని పోస్టుమార్టం అనంతరం వారి స్వస్థలం అయిన నంద్యాల జిల్లా, చాగలమర్రి మండలం తోడేళ్లపల్లెకు తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో.. జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, డిఎస్పీ వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్ పీడి శ్రీలక్ష్మి, సోషల్ వెల్ఫర్ డిడి సరస్వతి, ఏరియా ఆసుపత్రి వైద్యాధికారులు, సంబందిత రెవెన్యూ అధికారులు హాజరయ్యారు.

# బంగారు దుకాణంలో చోరీ కేసులో దొంగల అరెస్ట్

ఖాజీపేట, మేజర్‌న్యూస్: ఖాజీపేట మండలంలో పలు దొంగతనాలకు పాల్పడుతున్న ముద్దాయిలను అరెస్టు చేసినట్లు శనివారం జరిగిన విలేఖరుల సమావేశంలో మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్ ఖాజీపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ మోహన్ లు తెలిపారు. వివరాల్లోకెళ్తే గత నెల 12వ తారీఖున ఖాజీపేట పట్టణంలో బస్టాండ్ సమీపంలో బి ఎస్ జ్యువలరీ షాప్ నందు కొందరు వ్యక్తులు ముసుగులు ధరించి తాళాలు పగలగొట్టి దుకాణంలోకి ప్రవేశించి సీసీ కెమెరాలను ధ్వంసం చేసి దొంగతనాలకు పాల్పడ్డారు. పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలో జరిగిన ఈ దొంగతనంతో పోలీస్ శాఖ అప్రమత్తమై ఈ కేసును ఒక సవాలుగా స్వీకరించి అనేక విధాలుగా విచారించి నిందితులను గుర్తించారు. శనివారం రాబడిన సమాచారం మేరకు కొందరు నిందితులు ఉదయం కడప వద్దనున్న ఇర్కాన్ సర్కిల్ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్నట్లు గుర్తించి తమ సిబ్బందితో వెళ్ళి ముగ్గురు ముద్దాయిలను అరెస్టు చేసారు. అరెస్టు కాబడిన వ్యక్తులను విచారించగా తాము మొత్తం ఆరు మందిమి ఉన్నామనీ మేమందరం వివిఎస్ జ్యువలరీ షాప్ లో పాటు ఖాజీపేట మండలంలోని సన్నపల్లి గ్రామంలో దొంగతనం చేసినట్లు అంగీకరించినట్లు తెలిపారు. వీరికి ఈ దొంగతనాలతో పాటు చెన్నూరులో మరియు కమలాపురం పలు దొంగతనాలకు పాల్పడినట్లు వారు ఒప్పుకున్నారు. వారి వద్ద నుండి బంగారు మరియు వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనల్లో ఆరుగురు చోరులు పాల్గొనగా ముగ్గురిని అరెస్టు చేశామని ఇంకో ముగ్గురిని అరెస్టు చేయాల్సి ఉందని సి ఐ మోహన్ తెలిపారు. ఈ ఆరుగురు ముద్దాయిలు కర్నాటక రాష్ట్రానికి చెందిన వారనీ చెడు వ్యసనాలకు బానిసలై సులభంగా డబ్బు సంపాదించాలని మొదట కర్ణాటక ప్రాంతంలో బొలెరో సిటీ పికప్ వాహనం ద్వారా పందుల దొంగతనాలు



మరియు చిన్న చిన్న జేబు దొంగతనాలు చేస్తూ తర్వాత ఆంధ్రలోకి ప్రవేశించి మొదట రెక్కీ నిర్వహించి రాత్రివేళల్లో దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. అరెస్టు కాబడిన వారిలో కర్ణాటక రాష్ట్రం ఎలహంక ప్రాంతానికి చెందిన ఎర్రగుల్ల బసవరాజు , దేవదుర్గ ప్రాంతానికి చెందిన సంజీవ, గజేంద్ర ఘడ్ గ్రామానికి చెందిన ఎల్లప్ప లు ఉన్నారనీ మిగతా ముద్దాయిలు రాయచూరు జిల్లాకు చెందిన శంకరప్ప, గధల్ ప్రాంతానికి చెందిన మారుతీ, బాగల్కోట్ ప్రాంతానికి చెందిన బసవమూడేకర్ లను పట్టుకోవాల్సి ఉందని సి ఐ మోహన్ తెలిపారు. స్వాధీనం చేసుకున్న సొత్తులో దాదాపు 11 గ్రాముల బంగారం మరియు దాదాపు కేజిన్నర వెండి ఆభరణాలు ఉన్నాయని తెలిపారు. కేసును పరిష్కరించడంలో సిఐ మోహన్ కి సహకరించిన ఏఎస్ఐ భూపాల్ రెడ్డి, సిబ్బంది ఎం సుధాకర్, తిరుమలయ్య , శివ గణేష్, అమరేశ్వర్ రెడ్డి ,నవీన్ కుమార్ మరియు హెూంగార్డు బాబులను మైదుకూరు డిఎస్పి రాజేంద్ర ప్రసాద్ అభినందించారు.

## మైలవరం అత్యాచార ఘటనలో నిందితున్ని ఉరి తీయాలి : ఎంపీజే




ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ప్రొద్దుటూరు శాఖ కార్యాలయంలో శనివారం సమావేశంలో ఎంపీజే రాయలసీమ ఇంచార్జ్ ఎండి అయూబ్ ఖాన్ మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గం మైలవరం మండలం కంబాల దీన్నే గ్రామంలో పెళ్లికి పోయిన దంపతుల కూతురు నాలుగు సంవత్సరాలు చిన్నారిపై ఆశ చూపించి అత్యాచారం చేసి చంపడం జరిగింది వెంటనే ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని అలాగే ఆ మానవ మృగం ప్రజల సమక్షంలో నడిరోడ్డుపై ఉరితీయాలని ఎంపీజే తరపున డిమాండ్ చేశారు. ఎంపీజే జిల్లా అధ్యక్షులు జాకీర్ ఉమ్రి మాట్లాడుతూ నిందితున్ని కఠినంగా శిక్షించాలని మరియు ఇలాంటి చర్యలు పునరావతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే పట్టణ అధ్యక్షులు హుస్సేన్ భాష, కార్యదర్శి రఫీ, ఎంపీజే నాయకులు ఎస్పీ ముక్తియర్, ఇస్మాయిల్, నజీర్, అస్లం తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో మృతి చెందిన వారికి సంతాపం తెలిపిన బద్వేల్ నియోజకవర్గ సమన్వయకర్త రితీష్ రెడ్డి

### రిమ్స్ ఆస్పత్రికి వెళ్లి గాయపడిన వారిని పరామర్శించిన డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి



బద్వేల్, మేజర్‌న్యూస్: కడప జిల్లా రాయచోటి నుండి కడపకు వస్తున్న దారిలో గువ్వలచెరువు రెండవ ఘాటులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో లారీ, కారు ఢీకొని నలుగురు అక్కడికక్కడే దుర్మరణం పాలవడం పట్ల బద్వేల్ టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త రితీష్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద సంఘటన తెలిసిన వెంటనే కడప రిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించి అనంతరం మార్చురీలో ఉన్న మృతదేహాలను సందర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారు బద్వేలు మండలము చింతపుత్తయపల్లెకు చెందిన ఒకే కుటుంబానికి చెందిన కుటుంబ సభ్యులందరూ మృతి చెందడం హృదయ విదారకమని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్‌తో ఫోన్లో మాట్లాడి ప్రమాదంలో మృతి చెందిన వారికి గాయపడిన వారికికుటుంబ సభ్యులకు ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందజేయాలని ఆయన కోరారు. అనంతరం బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని మీరు అధైర్యపడవద్దని ఆయన వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో అన్నదానం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: టిడిపి బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక కొర్రపాడు రోడ్డులోని పాతబస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిరంతరాయంగా ప్రతి శనివారం, ప్రతి పౌర్ణమి రోజున పేదలకు అన్నదాన చేస్తున్న చల్లా రాజగోపాల్ అభినందనీయుడని పాల్గొన్న ప్రతి ఒక్కరూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో ఎటువంటి సమస్యలు లేవు : ఏపీవో గంగరాజు




లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలం లింగాల గ్రామంలో ఉపాధి హామీ పనులలో అవకతవకలు జరుగుతున్నాయని కొందరు ఆరోపించడంతో పై అధికారులు స్పందించి శనివారం ఏపీవో గంగరాజు లింగాల గ్రామం ఉపాధి హామీ ఫీల్డ్‌లో విజిట్ చేయడం జరిగిందన్నారు. ఉపాధి హామీ పనుల్లో ఎటువంటి అవినీతి అవకతవకలు జరగవని జరగలేదని అన్ని సక్రమంగానే జరుగుతున్నాయని ప్రతి ఒక్కటి ఆన్లైన్ లో పొందుపరుస్తున్నామని ఆన్లైన్లో పొందుపరిచిన విధంగానే వారికి బిల్లులు వస్తున్నాయని అన్నారు. ఎటువంటి డౌట్ ఉన్న ఆన్లైన్లో చెక్ చేసుకోవచ్చని ఆయన స్పష్టంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈసీ బి. శివమూర్తి, ఫీల్డ్ అసిస్టెంట్ రవితేజ, లింగాల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహానాడును విజయవంతం చేద్దాం

### ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు ఖాదర్ బాషా



కమలాపురం, మేజర్‌న్యూస్: కమలాపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి, పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 27 28 29 తేదీ న జరిగే మహానాడు ను విజయవంతం చేయవలసిందిగా జిల్లా మైనారిటీ అధ్యక్షుడు ఖాదర్ బాషా కోరారు. మహానాడు ను కమలాపురం నియోజకవర్గంలోనే జరగడానికి ముఖ్య కారణం పుత్తా నరసింహారెడ్డి నని గత నాలుగు దపాలుగా జరిగిన ప్రతి బహిరంగ సభకమలాపురం నియోజకవర్గంలోని విజయవంతంగా జరిగిందని ఆ నమ్మకంతోనే ఈసారి కూడా పుత్తా నరసింహారెడ్డి కుటుంబానికి ఆ బాధ్యత లు అప్పజెప్పడం జరిగిందని మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాషా తెలిపారు. రెం డు తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నాయకు లకు కమలాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ తరపున హృదయపూ ర్వక స్వాగతం పలుకుతున్నామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం చైర్మన్ జంపాల నరసింహారెడ్డి, పెద్ద మాబు, పరం ధామ రెడ్డి, రఘురామిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, గుజ్జుల నారాయణ, తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

### చిన్నారి హత్యాచార ఘటనపై మంత్రి తీవ్ర ఆగ్రహం

### నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని వెల్లడి – ఇన్‌చ్చార్జి మంత్రి సవిత



కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్ : జిల్లాలోని సీకే దిన్నెమండలం గువ్వల చెరువు ఘాట్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదంపై జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రమాద విషయం తెలుసుకున్న వెంటనే, ఎస్పీ అశోక్ కుమార్‌తో మంత్రి సవిత ఫోన్‌లో మాట్లాడారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. సీకే దిన్నెమండలం గువ్వల చెరువు ఘాట్ వద్ద కారును లారీ ఢీకొట్టిన ప్రమాదంలో నలుగురు దుర్మరణం పాలవ్వడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని మంత్రి సవిత వ్యక్తంచేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గాయపడిన మరో ముగ్గురికి మెరుగైన చికిత్స అందజేస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వేగవంతమైన ప్రయాణాలతో ప్రాణాలకు ముప్పు కులుగుతుందని, దీనివల్ల కుటుంబాలు రోడ్డునపడే ప్రమాదముందని తెలిపారు. మలుపుల వద్ద మరింత అప్రమత్తంగా ఉండాలని, రోడ్డు నియమాలు పాటించాలని తెలిపారు. పోలీసు అధికారులు ప్రమాదాలపై చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆ ప్రకనటలో మంత్రి సవిత తెలిపారు.

**చిన్నారి హత్యాచార ఘటనపై తీవ్ర ఆగ్రహం...**

కడప జిల్లా మైలవరం మండలం ఏ.కంబాల దిన్నెలో మూడేళ్ల చిన్నారి హత్యాచార ఘటనపై జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అభం శుభం తెలియని మూడేళ్ల చిన్నారిపై నిందితుడు రహమతుల్లా మృగంలా ప్రవర్తించడం దారుణమన్నారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ అశోక్ కుమార్ కు ఫోన్లో మంత్రి సవిత ఆదేశించారు. బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపిన మంత్రి, ప్రభుత్వపరంగా అండగా ఉంటామన్నారు. క్షమించరాని నేరం చేసిన నిందితుడు రహమతుల్లాను చట్టపరంగా కఠినంగా శిక్షిస్తామన్నారు. భవిష్యత్తులో మరెవరైనా మహిళలు, చిన్నారుల పట్ల అనుచితంగా ప్రవర్తించకుండా ఉండేలా కఠినకంగా వ్యవహరిస్తామన్నారు.

## నేడు ఆచార్య' మూల' పుస్తక పరిచయ సభ

కడప టౌన్, మేజర్‌న్యూస్: ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి రచించిన 'రామాయణ, భారత, భాగవతాల్లో కొన్ని పాత్రలు' పుస్తక పరిచయ సభను వైయ స్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో మే 25 తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు శ్రీ రామకృష్ణ వానప్ర స్థాశ్రమం, శ్రీ రామకృష్ణ సేవా సమితి, కడపలో నిర్వహిస్తున్నట్లు సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా రెవెన్యూ అధికారి ఎం విశ్వేశ్వర నాయుడు, సభాధ్యక్షులుగా శ్రీ లక్ష్మీ బాబు ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాబు రెడ్డి, పుస్తక పరిచయ కర్తగా వైయస్సార్ జిల్లా రచయితల సంఘం కార్యవర్గ సభ్యులు డాక్టర్ జి వి సాయి ప్రసాద్, తదితరులు సభను నిర్వహిస్తారని అన్నారు.

# అధికారులను జైళ్లకు పంపిన ఘనత తండ్రి కొడుకులదే

### కని, విని ఎరుగని రీతిలో మహానాడు
### టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ అధికారులను జైళ్లకు పంపిన ఘనత తండ్రి వైఎస్, రాజశేఖర్ రెడ్డి, ఆయన తనయుడు జగన్మోహన్ రెడ్డిదే అని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డిలు తెలిపారు. ఆ ఇరువురి పాలనలో ఐఏఎస్, ఐపీఎస్ లు జైళ్ల కెళ్లడాన్ని వారు గుర్తు చేశారు. రోడ్లు, భవనాల అతిథి గృహంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లో అవినీతికి తావు ఉండదని, తప్పు చేసిన వారు తప్పించుకోలేరని, శిక్ష తప్పదు అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావము నుండి ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు ను కడప జిల్లాలో కని, విని, ఎరుగని రీతిలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని చెప్పారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్ జయంతి పురస్కరించుకొని మహానాడు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. 43 సంవత్సరాల తరువాత జిల్లాలో మహానాడు నిర్వహించడం ఎంతో శుభ పరిణామమని, ముఖ్యమంత్రి చంద్రబాబుకు, నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియ పరిచారు. మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి, పొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, బద్వేలు ఇంచార్జ్ రితీష్ రెడ్డి, జమ్మలమడుగు ఇన్చార్జ్ భూపేస్ రెడ్డి లు మాట్లాడుతూ మూడు రోజుల కార్యక్రమం తో జిల్లా పసుపు మయంగా మారుతుందని, మొదటి రోజు పార్టీ నిర్మాణం పై, రెండవ రోజు రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, గత ప్రభుత్వ వైఫల్యాలను చర్చించడం జరుగుతుందని చెప్పారు. 29న 5 లక్షల మందితో బహిరంగ సభ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరిగాయన్నారు. మహానాడు విజయవంతనికి ఉమ్మడి జిల్లాలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నారని చెప్పారు. మహానాడు పై ప్రతిపక్ష పార్టీల నాయకులు ఎన్ని విమర్శలు చేసిన వెనకడుగు వేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. కరోనాను బూచిగా చూపిస్తున్నారని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సొంత జిల్లాకు ఏమి చేశారని వారు ప్రశ్నించారు. మహానాడుకు విచ్చేసే అతిరథ మహారథులకు, నేతలకు, నాయకులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని. అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## హామీలు గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం

### ప్రజాదర్బార్‌లో ఎంపీ అవినాష్ రెడ్డి



**పులివెందుల, మేజర్‌న్యూస్:** ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం గాలికి వదిలేసిందని, ప్రజా సమస్యల పరిష్కారమే వైకాపా పార్టీ ధ్యేయమని, నాయకులకు, కార్యకర్తలకు అండగాఉంటామని, ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన నివాస ప్రాంగణంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రజలకు మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వాన్ని గద్దె దించేదుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని, విద్యార్థులను, నిరుద్యోగులను నిలువెత్తున మోసం చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. పది నెలల పాలనలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేక పోయిందన్నారు. ఉచిత బస్సు, అమ్మ ఒడి లాంటి పథకాలను నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారన్నారు. అంతకు ముందుగా పులివెందుల నియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో శరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వరాల ఆంజనేయ స్వామి మహోత్సవం

### ఉత్కంఠంగా సాగిన బండలాగుడు పోటీలు
### ప్రారంభించిన టిడిపి యువ నాయకుడు పుత్తా సాయి నరసింహారెడ్డి





**వల్లూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కుమారునిపల్లె గ్రామంలో వెలిసి ఉన్న శ్రీ వరాల ఆంజనేయ స్వామి మహోత్సవం హనుమజ్జయంతిని పురస్కరించుకొని శనివారం ఆరు పండ్ల వృషభరాజములచే బండలాగుడు పోటీలు నిర్వహించారు, ఆలయ ధర్మకర్తలు కల్లూరు నారాయణరెడ్డి, కల్లూరు ఎల్లారెడ్డి ఆహ్వానం మేరకు కమలాపురం టీడీపీ యువ నాయకుడు పుత్తా సాయి నరసింహారెడ్డి ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు, ఆలయ నిర్వాకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు, శ్రీ వరాల ఆంజనేయ స్వామి గణపతి సుబ్రహ్మణ్య స్వాములను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఆలయ ఆవరణంలో ఆరుపండ్ల వృషభరాజముల బండలాగుడు పోటీలను టీడిపి యువ నాయకులు ప్రారంభించారు, యువకుల కేరింతలు చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలి వచ్చిన జన సందోహంతో ఈ బండలాగుడు పోటీలు ఉత్కంఠంగా సాగాయి, ఈ బండలాగుడు పోటీల్లో కడప జిల్లా ప్రొద్దుటూరు అయోధ్య నగర్ కు చెందిన లక్ష్మణ్ కుమార్ వృషభరాజములు ప్రథమ స్థానంలో నిలిచి రూ30,016 వేలు గెలుపొందాయి, రెండవ స్థానంలో కడప జిల్లా రంగోరు పల్లె పవన్ కుమార్ రెడ్డి వృషభరాజములు రూ20,016 వేలు, మూడవ స్థానంలో కడప జిల్లా దానరపల్లె అశోక్ వృషభరాజములు రూ.15,016 వేలు, నాలుగవ స్థానంలో కడప జిల్లా వరప్రసాద్ రెడ్డి గోసుల వారిపల్లె నాగేంద్ర రెడ్డి మిట్టమీదపల్లె వృషభరాజములు రూ10,016 వేలు, ఐదవ స్థానంలో కడప జిల్లా పెండ్లిమర్రి జీవన్ బాబు వృషభరాజములు రూ. 8,016 వేలు, ఆరవ స్థానంలో కడప జిల్లా చెన్నూరు చైతవృషభరాజ్యములు రూ5,016 వేలు, బహుమతులు గెలుపొంది దాతల సహకారంతో వృషభరాజముల యజమానులకు నగదు బహుమతులను అందజేశారు, శ్రీ వరాల ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద ఇక్కడికి వచ్చిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలోటిడిపి మండల అధ్యక్షులు లేబాక నాగేశ్వర్ రెడ్డి, టిడిపి నాయకులు ఎర్రమాచు రామసుబ్బారెడ్డి, మామిళ్ళ చెన్నారెడ్డి, ఎల్లప్పగారి రామచంద్రారెడ్డి, సుధా మదన్ మోహన్ రెడ్డి, పుత్తా ఈశ్వరరెడ్డి, పుల్లారెడ్డిపేట శివారెడ్డి, బాలిరెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, ఇసుకపల్లి చిలుమూరి వెంకటసుబ్బారెడ్డి, చిట్టిబాబు, సురేష్, రాజేష్ లక్ష్మయ్య, నరసింహ యాదవ్, పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహానాడు వాయిదా వేయాలని విజ్ఞప్తి

### జాయింట్ కలెక్టర్‌ను కలిసిన వైఎస్సార్ కాంగ్రెస్ నేతలు



**కడప – మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో మరియు దేశవ్యాప్తంగా కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో, కడపలో జరగనున్న మహానాడు సభను వాయిదా వేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి వర్యులు ఎస్.బి. అంజాద్ భాషా శనివారం కడప కలెక్టరేట్‌కి వెళ్లి జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పెద్ద ఎత్తున జరిగే సభలు, సమావేశాలు ఈ పరిస్థితుల్లో ప్రజలకు ప్రమాదకరమవుతాయని వారు అభిప్రాయపడ్డారు. ఈ మహానాడు సందర్భంగా కరోనా వ్యాపించే అవకాశం ఉన్నందున వాయిదా వేసుకోవాలని కోరిన నాయకులు, ప్రభుత్వం కూడా కరోనా మార్గదర్శకాలు జారీ చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, మాజీ టిటిడి బోర్డు మెంబర్ యానాదయ, మాజీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పోలీసు అనిల్ కుమార్, కార్పొరేటర్లు పాకా సురేష్, మహమ్మద్ షఫీ, బాలస్వామి రెడ్డి, శ్రీరంజన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శివప్రసాద్, నాయకులు వినోద్ కుమార్, నిరంజన్ రెడ్డి, రఘునాథ్రెడ్డి, షఫీ తదితరులు ఉన్నారు.

## చిన్నారి అత్యాచర సంఘటన బాధాకరం

### పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్



పులివెందుల, మేజర్‌న్యూస్ : అభం శుభం తెలియని బాలికను అత్యాచారం చేసిన నిందితుని ఎన్కౌంటర్ చేయాలని, లేదా కఠినంగా శిక్షించాలని పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగాఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ మైలవరం మండలం ఏ కంబాలదిన్నె గ్రామానికి వివాహానికి వచ్చిన అమృత నగర్‌కు చెందిన ఇద్దరు దంపతుల మూడేళ్ల వారి కుమార్తెతో వివాహానికి హాజరయ్యారు పాప ఆడుకునే సమయంలో కంబాలదిన్నెకు చెందిన నిందితుడు అభం శుభం తెలియని చిన్నారిని తీసుకెళ్లి అత్యాచారం చేసి హత్య చేయడం చాలా బాధాకరమని జీర్ణించుకోలేని విషయం మని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల ఆవేదన వెలకట్టలేని దని, వారి ఆర్తనాథాలను చూడలేకపోతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయం పైన పూర్తిస్థాయిలో చర్యలు తీసుకొని అన్యాయం జరిగిన ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకొని వారికి న్యాయం చేయాలని ఆయన కోరారు.

## ఘనంగా ముగిసిన వైశాఖ మాసం నరసింహస్వామి పూజా కార్యక్రమాలు..!

### పాదయాత్రను విజయవంతం చేయండి..
### ప్రధాన అర్చకులు పెంచలయ్య స్వామి



**బద్వేల్ మేజర్ న్యూస్ :** నియోజవర్గం గోపవరం మండలం వల్లెరవారిపల్లె గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం లో వైశాఖ మాసం, చివరి శనివారం సందర్భంగా ఘనంగా ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు, విశాఖ వాసం ముగింపు సందర్భంగా ప్రధాన ఆలయ అర్చకులు పెంచలయ్య స్వామి ఆధ్వర్యంలో స్వామివారిని అభిషేకాలు మరియు ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు స్వామివారి తాంబూల అందించడం జరిగినది,తదుపరి ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం దగ్గర నుండి శ్రీ పెనుశిల లక్ష్మీనసింహస్వామి (పెంచలకోన క్షేత్రం) ఆలయం వరకు మహాపాద యాత్ర జూన్ 15 నుండి 20 లోపు ఉంటుందని,స్వామివారి 11 రోజులు గాని,9 రోజులు నరసింహస్వామిదీక్ష ను స్వామి వారి దీక్షతీసుకోవాలనుకున్న భక్తులు ఆలయం వద్దకు వచ్చి స్వీకరించవలసినదిగా పెంచలయ్య స్వామి తెలిపారు. పెంచలకోన నరసింహస్వామి మహా పాదయాత్రలో పాల్గొనదలచిన భక్తులు ముందుగా ఆలయం లో ఆలయ నిర్వహణకు తెలియజేయవలను అని, మహా పాదయాత్ర కు సలహాలను,సూచనలు ఇవ్వదలచిన వారు ఎవరైనా ఉంటే 8897736871, 9177927500, నెంబర్లను సంప్రదించవలసినదిగా ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు,ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## లీలావతి ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం



**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని లింగాల గ్రామానికి చెందిన అన్నవరం సుభద్రమ్మ అన్నవరం రాజేశ్వర్ రెడ్డి, సురేష్ కుమార్ రెడ్డి, కోడల్లు..మనవళ్లు ఇప్పట్ల వద్ద ఉన్న లీలావతి ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది. రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఏదో ఒక సందర్భాలలో వృద్ధులకు అన్నదానం చేయడం ఎంతో గొప్ప విషయం అని ఇలా ప్రతి ఒక్కరూ పుట్టినరోజు సందర్భంగా కానీ వర్ధంతి సందర్భంగా గాని ఇలా ఏదో ఒక సందర్భంగా చేయాలని అన్ని దానాల కన్నా అన్నదానం గొప్ప అని పెద్దలు ఉన్నారు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తాగునీటి పైపులు లీకేజీ...వృధాగా పోతున్న నీరు

## రోడ్లపై పాచి పట్టిన దృశ్యాలు ... లోపించిన పారిశుద్ధ్యం....పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం





ఎర్రగుంట్ల రూరల్ మేజర్ న్యూస్:ఎర్రగుంట్ల మండల పరిధిలోని టి సుంకేసుల గ్రామంలో తాగునీటి పైప్లైన్ లీకేజీలతో నిరంతరం వృధాగా పోతుంది. గ్రామంలో రోడ్లన్నీ పాచిపట్టి ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. ఈ గ్రామంలో తాగునీటి సరఫరా కోసం ప్రత్యేక పైపులైను వేశారు. ఈ పైపులైను రోడ్డుపైనే వేయడంతో పైపులైనంత అక్కడక్కడ లీకేజీల పర్వం మొదలైంది. దీంతో నీరంతా రోడ్డుపైన ధారాళంగా ప్రవహిస్తూ ఉంది. రోడ్లన్నీ పాచి పట్టి దారుణంగా ఉన్నట్లు గ్రామస్తులు వాపోయారు ఎక్కడ చూసినా దుర్వాసనతో కూడిన దృశ్యాలు లోపించిన పారిశుద్ధ్యం దృశ్యాలు, గ్రామంలో కనిపిస్తున్నాయి పారిశుధ్య వారోత్సవాలు అధికారులు చేపట్టిన ఇక్కడి గ్రామంలో పారిశుధ్యం అణువణువునా కనిపిస్తుంది. ఇంటిలో నుంచి బయటికి రావాలంటే రోడ్లపై పట్టిన పాచిని చూసి ఎక్కడ జారి కింద పడతామని ప్రజలు భయపడుతున్నారు. గ్రామానికి సరఫరా చేసే నీటి ట్యాంకు కూడా శుభ్రంనకు నోచుకోలేదు థాంక్యూ కింది భాగంలో విపరీతమైన కంపచెట్లు పెరిగే అద్వానంగా ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు గ్రామంలో పర్యటించి పైప్లైన్ లీకేజీలు మరమ్మతులు చేయించి పారిశుధ్య పనులు చేపట్టాలని గ్రామ ప్రజలు వాపోతున్నారు.

# జనసేన సభ్యత్వం తీసుకున్న వారికి 5లక్షల బీమా

## జనసేనపార్టీ సీనియర్ నేత ప్రసాద్



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల నియోజకవర్గంలో జనసేన పార్టీ సీనియర్ నేత డియస్పి ప్రసాద్ ఆధ్వర్యంలో జనసేనపార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కిట్లు సబ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేనపార్టీ అధ్యక్షులు , ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పులివెందులలో జనసేనపార్టీ మరింత బలోపేతం అయ్యేందుకు పార్టీ కోసం కష్టపడుతున్నాకార్యకర్తలకు,వారి కుటుంబ సబ్యులకు భరోసా కల్పించడానికి, సభ్యత్వ నమోదు కార్యక్రమం ఎంతోగానో దోహదపడుతుంది. ఏ రాజకీయ పార్టీలో లేని విధంగా 5 లక్షల రూపాయల ప్రమాద భీమా,50 వేళా మెడికల్ ఇన్సూరెన్స్ పార్టీ అధిష్టానం అందిస్తుందన్నారు.జనసేనపార్టీ సభ్యత్వం చేపించు కొన్న జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, విరమహిళలు ఈ కిట్లని తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో యువరాజ్, మనోజ్, బాబావల్లి, ఫరూక్, ఉమర్, కులయప్ప, షరీఫ్ పాల్గొన్నారు.

# బిసిల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: సోమవారం పట్టణంలోని కెసిపి రెసిడెన్సీ లో బీసీ సమాఖ్య, జాతీయ బీసీ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో జరిగే బిసిల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలనిబీసీ సమాఖ్య సహ అధ్యక్షులు జాతీయ బిసి సంఘం కడప జిల్లా అధ్యక్షులు సందు శివ నారాయణ పిలుపునిచ్చారు. శనివారం వారు ఈ విషయమై ప్రెస్ క్లబ్లో కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ తరతరాలుగా బీసీలు సామాజిక న్యాయం, రాజ్యాధికారం కోసం పోరాడుతూనే ఉన్నామని తాము పోరాటాల ద్వారానే ఫలితాలను సాధించుకుందామని మరికొన్ని హక్కులను సాధించుకోవలసిన ఆవశ్యకత బీసీలకు ఎంతైనా ఉందని ఇందుకోసమే ఈ బీసీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు ఆర్ కృష్ణయ్య రానున్నారని కావున బీసీలు పెద్ద ఎత్తున పాల్గొని ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లా నియోజకవర్గాల వ్యాప్తంగా పలువురు ముఖ్యులు విచ్చేయుచున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బిసి సమాఖ్య నాయకులు జింకా జయప్రకాశ్, వెంకటరమణ రాజు, కత్తి విజయకుమార్, రమేష్ రాజు, రామసుబ్బయ్య యాదవ్, పుల్లయ్య, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడిన వారిని ఎమ్మెల్యే సుధా పరామర్శ





బద్వేల్ మేజర్ న్యూస్.. కడప జిల్లా గువ్వల చెరువు ఘాట్ దగ్గర లారీ కారు ను డీ కొట్టిన సంఘటనలో బద్వేల్ మున్సిపాలిటీ చింతపూతయ పల్లె గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి భార్య సునీత అక్కడిక్కడే మృతి చెందడం జరిగింది వారి తో పాటు కారులో ప్రయాణిస్తున్న వారి వదిన పిల్లలు ఇద్దరు కూడా మృతి చెందారు వీరి బంధువులు మరో ఇద్దరు గాయపడటం జరిగింన విషయం తెలిసిన వెంటనే బద్వేల్ నియోజక వర్గ శాసన సభ్యురాలు డా.దాసరి సుధ హుటా హుటిన కడప రిమ్స్ హాస్పిటల్ దగ్గరకు వెళ్ళి మొదటగా గాయమైన వారిని పరామర్శించి వారిని ఓదార్చి మనోధర్యం చత్రగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్స్ కు సూచించారు అనంతరం మార్చురీ కి వెళ్ళి ప్రమాదంలో మృతి చెందినవారి భౌతిక కాయాలను సందర్శించి ప్రగాఢ సానుభూతి మృతి చెందిన మృతదేహాలకువెంటనే పోస్టు మార్టం చేయాలని డాక్టర్స్ కు సూచించడం జరిగింది.అనంతరం పోలీస్ లతో మాట్లాడి వెంటనే కేసు నమోదు చేయాలని సూచించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని ఓదార్చడం జరిగింది . ఈ కార్యక్రమం లో బద్వేల్ జెడ్పిటిసిపోలి రెడ్డి,వైసీపీ నాయకుడుజిల్లా ప్రధాన కార్యదర్శి పోలి రెడ్డి,బి.కోడూరు వైస్.యం.పి. పి శేఖర్ రెడ్డి,నాయకులు లక్ష్మి నరసా రెడ్డి, రోసి రెడ్డి, జయరామి రెడ్డి,వెంకట సుబ్బారెడ్డి ఇతర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# 28 నుంచి నూజివీడు క్యాంపస్‌లో పత్రాలు పరిశీలన



వేంపల్లె, మేజర్ న్యూస్: ఆర్జీయూకేటీ పరిధిలోని నూజివీడు క్యాంపస్ లో ఈనెల 28 నుంచి 31 వరకు ప్రత్యేక కేటగిరీ విద్యార్థులకు సర్టిఫికెట్లు పరిశీలన చేపట్టుతున్నట్లు ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్, అడ్మినిస్ట్రేషన్ కన్వీనర్ అమరేంద్ర కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ కేటగిరీల కింద ప్రతి రోజు సర్టిఫికెట్లును ధృవీకరణ చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తు సమయంలో ఏదైనా ప్రత్యేక కేటగిరికి అప్లై చేయడం మర్చిపోయిన విద్యార్థులు కూడా ధృవీకరణకు హాజరయ్యే అవకాశం ఇచ్చినట్లు చెప్పారు. విద్యార్థులు తమకు కేటాయించిన తేదిన ఆయా ప్రత్యేక కేటగిరికి చెందిన సర్టిఫికెట్లును తీసుకొని ధృవీకరణకు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. 28వ తేదిన సిఏపి కింద 153 మంది, స్పోర్ట్స్ కింద 320 మంది విద్యార్థుల సర్టిఫికెట్లు పరిశీలన చేయడం జరుగుతుం దని తెలిపారు. 29న సిఏపి కింద 117, బిఎస్ జి కింద 247, ఎన్ సిసి కింద 341, స్పోర్ట్స్ కింద 245 మంది విద్యార్థుల సర్టిఫికెట్లు పరిశీలన చేయగా 30 వ తేదిన ఎన్ సిసి కింద 452, స్పోర్ట్స్ కింద 467 మంది సర్టిఫికెట్లు, 31 వ తేదిన ఎన్ సిసి కింద 661 మంది విద్యార్థులు సర్టిఫికెట్లును పరిశీలన చేయడం జరుగుతుందని తెలి పారు. 2103 మంది విద్యార్థులు ప్రత్యేక కేటగిరీ కింద ట్రిపుల్ ఐటీ సీట్ల కోసం దరఖాస్తులు చేసుకున్నారని వారి సర్టిఫికెట్లును నాలుగు రోజుల పాటు సర్టిఫికెట్లు పరిశీలన చేసేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు చెప్పారు.

# రేషన్ సక్రమంగా పంపిణీ చేయండి

## డీలర్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ రేషన్ సరుకులు అందించాలి

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు : తహసిల్దార్ అక్బర్ బాషా





దువ్వూరు, మేజర్ న్యూస్:- ప్రభుత్వ ఆదేశాలను తూ.చా. తప్పకుండా పాటిస్తూ రేషన్ డీలర్లు ప్రజలకు సక్రమంగా రేషన్ సరుకులు పంపిణీ చేయాలని మండల తహసిల్దార్ అక్బర్ బాషా పేర్కొన్నారు. శనివారం దువ్వూరు తాహసిల్దార్ కార్యాలయం లో తాహసిల్దార్ అక్బల్ బాషా రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ అక్బల్ బాషా మాట్లాడుతూ జూన్ ఒకటో తారీకు నుండి ఎండియు ఆపరేటర్లను తొలగించి వీఆర్ఏ, ఏండియు, వారి ఫింగర్స్ లేదు, ఎస్ ఎస్ గ్రూపులో ఉన్న వారిని ఫింగర్స్ ఏసేలా పెట్టుకోవచ్చు, లేదా డైరెక్ట్, రేషన్ డీలర్లే ఫింగర్స్ వేయచ్చని ఆయన అన్నారు. డైరెక్ట్ రేషన్ డీలర్ ద్వారా రేషన్ పంపిణీ చేయాలని అలాగే ఆ గ్రామాలలో ఎవరికైనా రేషన్ కార్డులు లేకుంటే డీలర్లే వారికి సహకరించి రేషన్ కార్డు సదు పాయం కలిగించాలని వారు అన్నారు. పాత రేషన్ డీలర్లు ఎవరైనా ఉంటే వారి ఆతరేషన్స్ రెన్యువల్ కాకుంటే ఆతరేషన్స్ రెన్యువల్ చేయించుకోవాల అని అన్నారు. ప్రతి రేషన్ డీలర్ ప్రతి నెల 1 తేదీ నుండి 16వ తేదీ వరకు ఎటువంటి కంప్లైంట్స్ లేకుండా రేషన్ డిస్ట్రిబ్యూషన్ చేయాలని ఆయన అన్నారు. రేషన్ కార్డుదారులకు తూకాలు అనేది కచ్చితంగా ఉండాలని వారికి వివరించారు. అలాగే 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు, వికలాంగులకు, రేషన్ షాప్ డీలర్లు వారికి కచ్చితంగా డోర్ డెలివరీఇవ్వాలని అయన అన్నారు. 65 ఏళ్ల పైబడిన వారికి వృద్ధులకు వారి పేర్లు లిస్టులో ఉన్న వారికి మాత్రమే డోర్ డెలివరీ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ వేణుగోపాల్, మండలంలోని అన్ని గ్రామాల రేషన్ డీలర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కామాంధుడి కఠినంగా శిక్షించాలి



జమ్మలమడుగు మేజర్ న్యూస్: మైలవరం మండలంలోని కంబాల దిన్నెలో నాలుగేళ్ల పసి కందుపై అత్యాచారం చేసి చంపిన కామాంధుడి కఠినంగా శిక్షించాలి అని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరణాల. శివనారాయణ డిమాండ్ చేశారు. శనివారం నాడు మైలవరం నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివనారాయణ మాట్లాడుతూ శుక్రవారం నాడు మైలవరం మండలంలోని జరిగిన సంఘటన సభ్యసమాజం తలదించు కునేలా, సిగ్గుపడేలా ఉందని అన్నారు. కామాంధుడి చేతిలో బలైన చిన్నారి తల్లి దండ్రులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని అన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే నిందితుడికి కఠినంగా శిక్ష పడినప్పుడే మరొకరికి ఇటువంటి ఆలోచనలురావు అన్నారు. మహిళలకు, విద్యార్థినులకు, పసిపిల్లలకు ఇంట్లో, గుడిలో, బడిలో, బయట ఎక్కడా రక్షణ లేకుండా పోయింది అన్నారు. కంధుడిని కఠినంగా శిక్షించాలని చేనేత కార్మిక సంఘంగా డిమాండ్ చేస్తున్నామని అన్నారు. సమావేశం లో చేనేత కార్మిక సంఘం నాయకులు కొండయ్య, మోహన్, కృష్ణ పాల్గొన్నారు.

# వంట ఏజన్సీలు,ఆయాలు, వాచ్మెన్‌ల సమస్యలు పరిష్కరించాలి : ఏఐటీయూసీ





కలసపాడు మేజర్ న్యూస్ ప్రభుత్వ పాఠశాలల యందు పనిచేస్తున్న వటఏజన్సీలు, ఆయాలు,వాచ్ మెన్ల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించి,వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని మధ్యాహ్నభోజనపథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చాంద్ భాష, ఎస్టీయు రాష్ట్ర అదనపుప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం కలసపాడులో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న చాంద్ భాష, రమణారెడ్డి మాట్లాడుతూ పాఠశాలల యందు తమ శాయశక్తులా కష్టపడి పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం వంట ఏజన్సీ కార్మికులు, హెల్పర్లు, ఆయాలు, వాచ్మెన్ల కష్టానికి తగిన వేతనాలు ఇవ్వడం లేదని,కేవలం రోజుకు వంద,రెండు వందల రూపాయలతో కుటుంబాన్ని ఎలా పోషిస్తారో, ఆరోగ్య పరమైన ఖర్చులు ఎలా భరిస్తారో ఆలోచించాలన్నారు. వారికి అందించే నామమాత్రపు గౌరవవేతనాన్ని కనీసం పదివేలకు పెంచాలన్నారు.అదేవిధంగా నామమాత్రంగా ఉన్న వంట ఛార్జీలతో పిల్లలకు నాణ్యమైన భోజనం ఎలా అందుతుందో సమాధానం చెప్పాలన్నారు.మెనూ మార్పినంత మాత్రాన సరిపోదని ప్రస్తుత నిత్యావసరాల ధరలకు అనుగుణంగా వంట ఛార్జీలు పెంచాలన్నారు. వంట ఏజన్సీలకు, ఆయాలకు, వాచ్ మెన్‌లకు పెండింగులో ఉన్న వేతనాలు, బిల్లులు చెల్లించాలన్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారినప్పుడల్లా వీరిని తొలగించాలని ప్రయత్నించడం, ఒత్తిడి తేవడం సమంజసం కాదన్నారు. సరియైన కారణాలు లేకుండా తొలగించే చర్యలు మానుకోవాలన్నారు. కార్మికులకు పి ఎఫ్,ఈఎస్ఐ తోపాటు వీరి పోస్టులకు చట్టబద్ధత కల్పించాలన్నారు. లేనిపక్షంలో ఉద్యమం చేపట్టక తప్పదన్నారు. తదనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడుగా కె.నరసయ్య, ఉపాధ్య క్షులుగా అహెూరాన్,ప్రధాన కార్యదర్శిగా కళావతి,సహాయ కార్య దర్శులుగా రమాదేవి,పీరయ్య, కోశాధికారిగా సుబ్బయ్య,కమిటీ సభ్యులుగా మహాలక్ష్మి, సువర్ణ, మార్తమ్మ, లక్ష్మి నారాయణ, ఆదిలక్ష్మి, బీబిను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి జిల్లా కమిటీ సభ్యులు మోహన్,పీరయ్య,సిపిఐ మండల కార్యదర్శి జి.సునీల్ మరియు కార్మికులు పాల్గొని నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు.

# హనుమాన్ శోభాయాత్ర, బైక్ ర్యాలీ దిగ్విజయం

## హిందూ ఐక్యవేదిక తరుపున ప్రత్యేక ధన్యవాదాలు



పులివెందుల మేజర్ న్యూస్ మే 22 గురువారంన హనుమాన్ జన్మదినం సందర్భంగా హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో కొత్తబస్టాండ్ దగ్గర ఆంజనేయ స్వామి దేవాలయం నుండి పాతబస్టాండ్ వరకు జరిగిన హనుమాన్ శోభాయాత్ర, బైక్ ర్యాలీని దిగ్విజయంగా అంగరంగ వైభవంగా విజయవంతంగా పూర్తి కావడానికి సహకరించిన పోలీస్ శాఖ వారికి, మీడియా సహోదరులకు, పులివెందుల మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి, వస్తువురూపంలో, ధనరూపంలో హనుమాన్ శోభాయాత్రకు సహకరించిన దాతలకు, వేలాదిగా తరలివచ్చిన హిందూ బంధువులందరికీ హిందూ ఐక్యవేదిక తరపున వాసుదేవ రెడ్డి, సగలా బద్రీనాథ్, సర్వేశ్వర్ రెడ్డి, నాగేంద్ర, ప్రసాద్ రెడ్డి ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ఆ స్వామి వారి ఆశీస్సులు మనందరిపైన ఉండాలని కోరుకోవడం జరుగుతుందని తెలిపారు.

# మోడల్ డీఎస్సీ పరీక్ష కరపత్రాలు ఆవిష్కరణ

## డివైఎఫ్ఐ నిర్వహించే డీఎస్సీ మోడల్ పరీక్షను సద్వినియోగం చేసుకోండి

## యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ్ కుమార్



బద్వేల్ మేజర్ న్యూస్.. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీన జరిగే మోడల్ డీఎస్సీ పరీక్షను నిరుద్యోగ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ తెలిపారు డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం డీఎస్సీ మోడల్ పరీక్ష సంబంధించి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ మాట్లాడుతూ ముందుగా మోడల్ డీఎస్సీ పరీక్ష నిర్వహిస్తున్న డివైఎఫ్ఐ యువజన సంఘం వారికి అభినందనలు తెలుపు తున్నాను అన్నారు డివైఎఫ్ఐ ఈ ఉద్యోగులకు ఉపయోగపడేకార్యక్రమాలు నిర్వహి చడం మంచి విషయం అన్నారు అభ్యర్థులకు రేపు ప్రభుత్వం నిర్వహించే డీఎస్సీ పరీక్షకు నమూనా డీఎస్సీ పరీక్ష చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు కాబట్టి జిల్లాలో ఉన్న డీఎస్సీకి ప్రిపేర్ అవుతున్నటువంటి నిరుద్యోగులు ఎక్కువ సంఖ్యలో డీఎస్సీ నమూనా పరీక్షను సద్వినియోగంచేసుకోవాలన్నారు ఈ మోడల్ పరీక్ష ప్రముఖ విద్యావేత్త మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు గారు మేధావులతో నిపుణులతో తయారుచేయిస్తున్నటువంటి ఈ మోడల్ పరీక్ష ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ మంచి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన తెలియజేశారు.డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, సిఐటియు జిల్లా కార్యదర్శి కాలువ నాగేంద్రబాబు.లిలు మాట్లాడుతూ.... ఈనెల 28 నిర్వహించే మోడల్ డీఎస్సీ పరీక్షలో నిరుద్యోగ అభ్యర్థులందరూ పాల్గొని పరీక్షను సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నామన్నారు ఈ పరీక్ష కేవలం ఎస్టిటి అభ్యర్థులకు మాత్రమే నిరుద్యోగ అభ్యర్థులు గమనించాలని కోరారు ఈ ప్రశ్నపత్రాన్ని ప్రముఖ విద్యావేత్త మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు గారు చేత తయారు చేయబడుతుందని రేపు ప్రభుత్వం నిర్వహించే డీఎస్సీ పరీక్షకు ఈ నమూనాపరీక్షఎంతగానోఉపయోగపడుతుందని తెలిపారు పరీక్ష జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని నిరుద్యోగ అభ్యర్థులు గమనించాలని గౌతమ్ జూనియర్ కాలేజ్ నందు పరీక్ష కేంద్రంగా నిర్వహించడం జరుగుతుందని పేర్లు కూడా 50 రూపాయలు ఎంట్రీ ఫీజు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరుతున్నాము సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు బద్వేల్ 90 59 414222 77 9950 6227 824723 631 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరుచున్నాము 28వ తేదీ ఉదయం 9:30 గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని 10 గంటల నుండి ఒంటిగంట వరకు పరీక్ష జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఎస్ కే ఆదిల్, బద్వేల్ రూరల్ కార్యదర్శి ముదుమాల ఓబుల్ రెడ్డి, పట్టణ నాయకులు సోమేశుల నరసింహ ,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి జీవశాస్త్రం పరీక్షకు 3912 హాజరు

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ జిల్లా వ్యాప్తంగా 28 కేంద్రాలలో పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతున్నాయి శనివారం జరిగిన. జీవశాస్త్రం పరీక్షకు 3912 గాను 3524 మంది హాజరయ్యారు 388 మంది గై హాజరయ్యారు 12 కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు మూడు కేంద్రాలను డీఈవో శంషుద్దీన్ పరిశీలించారు ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు

# కామాంధున్ని కఠినంగా శిక్షించాలి



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ జమ్మలమడుగు నియోజకవర్గం, మైలవరం మండలం, ఏ.కంబలదిన్నె గ్రామంలో కామాంధుడు 3 ఏళ్ల చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడిన దారుణ ఘటనపై శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు విజయజ్యోతి ఒక ప్రకటనలో తీవ్రంగా స్పందించారు. ఇలాంటి పాశవిక చర్యలు మన సమాజాన్ని కలచివేస్తున్నా యని, చిన్నారులపై ఇలాంటి నరమృగాలు చేస్తున్న అఘాయిత్యాలను తక్షణమే ఖండించాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. బాధిత చిన్నారికి న్యాయం జరగాలని, నిందితుడిని కఠినంగా శిక్షించాల్సిం దిగా ప్రభుత్వం పోలీసు శాఖను ఆమె డిమాండ్ చేశారు. అలానే ఇలాంటి ఘోర ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం చురుకుగా వ్యవహరించాలని, చట్టం న్యాయ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగేలా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# రోడ్డు ప్రమాదం బాధాకరం -ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్. పోరుమామిళ్ల పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు శనివారం ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఘోర రోడ్డు ప్రమాదంపై మాట్లాడుతూ వైఎస్సార్ జిల్లా రాయచోటి నుండి కడపకు వస్తున్న మార్గమధ్యంలో గువ్వల చెరువు రెండవ ఘాట్ లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో లారీ, కారు ఢీకొని ఐదుగురు వ్యక్తులు దుర్మరణం చెందడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో బద్వేలు మండలం చింతపుత్తయ పల్లెకు చెందిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మహిళలు, ఒక పురుషుడు, ఒక చిన్నారి మృతిచెందడం హృదయ విదారకమని తెలిపారు. ఈ విషాద సంఘటన మనసుకు కలత వేసిందని, వారు లేని లోటును ఎప్పటికీ భర్తీ చేయలేమని బాధను వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఎమ్మెల్సీ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ప్రభుత్వం వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ రోడ్డు మార్గంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో, వాటి నివారణ కోసం గువ్వలచెరువు ఘాట్ రోడ్డుపై టన్నెల్ ఏర్పాటు చేపట్టాలని, నేషనల్ హైవే అథారిటీకి ఎమ్మెల్సీ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి గారు,నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, బద్వేల్ మున్సిపల్ చైర్మన్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగం సుబ్బారెడ్డి, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, రవి శంకర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, నారాయణరెడ్డి, గంగయ్య, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పులివెందులలో విచ్చలవిడిగా నిషేధిత ప్లాస్టిక్ కవర్లు

## చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు తూతూ మంత్రంగా దాడులు



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణం దుకాణాలలో, హొటల్లు, చిరు వ్యాపారులు, ఫ్రూట్స్ మార్కెట్లో ఎక్కడ బడితే అక్కడ ప్రభుత్వ నిషేధిత ప్లాస్టిక్ కవర్లు దర్శనమిస్తున్నాయి. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించినప్పటికీ పట్టణంలో ఎక్కడ చూసినా ప్రజల చేతుల్లో దర్శనమిస్తున్నాయి. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి గుడ్డ సంచులు వాడాలని ప్రభుత్వాలు చెబుతున్న ప్పటికీ వ్యాపారులు ప్రభుత్వ ఆదేశాలను భేఖతార్ చేస్తూ విచ్చలవిడిగా కవర్లను అమ్ముతున్నారు. ప్లాస్టిక్ కవర్లు వాడటం వల్ల ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారు. ప్లాస్టిక్ కవర్లు వాడటం వల్ల వాతావరణం లో కాలుష్య ఏర్పడుతుంది అయినప్పటికీ ప్లాస్టిక్ కవర్ను నిషేధించే నాధుడే కరువయ్యారు. మున్సిపల్ అధికారులు మాత్రం తూతూ మంత్రంగా దాడులు నిర్వహిస్తారే తప్ప పూర్తిగా నిషేధించేం దుకు చర్యలు లేవని చెప్పవచ్చు. హొటల్లో భోజనాలు పార్సల్ కట్టించేటప్పుడు కాలుతున్న అన్నాన్నిప్లాస్టిక్ కవర్ వేసి కట్టడంతో భోజనం ఉన్న ఆ ప్లాస్టిక్ కరిగి ఆ కలరు అన్నాన్ని కూడా అవుతున్న మాకేం సంబంధం అన్నట్ల హొటల్ యజమానులు ప్రవర్తిస్తున్నారు. ఇడ్లీ తయారు చేసేటప్పుడు గుడ్డ పై ఇడ్లీ వేయాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా ప్లాస్టిక్ కవర్ పై ఇడ్లీ లు వేసి ఉడికిస్తున్నారు. అలా చేయడంవల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఎంతో ఉంది. మరి పార్సల్ కట్టించుకొని ఆ పార్శల్లో భోజనం తిన్న తర్వాత మిగిలిన అన్నాన్ని అలానే పారిపోవడంతో ఆ అన్నాన్ని ఆవులు ప్లాస్టిక్ కవర్ తో సహా తిని చాలా ఆవులు మరణించడం జరిగింది. మరికొన్ని ఆవులు తిన్న ప్లాస్టిక్ కవర్ అరుగకా ముక్కుల ద్వారా వ్యర్థమంతా కారుతూ దుర్వాసనలు వస్తున్నాయి. మరి చిరు వ్యాపారులైతే కాలుతూ ఉన్నవి పార్సల్ కట్టడంతో ఆ పేపర్ కరిగి తినుబండారులకు అవుతుండడంతో అవి తిన్న ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారు. ప్రభుత్వము నిషేధించిన కవర్లు దుకాణాలలో గోధుమపిండి, చక్కర, కంది బేడలు, బెల్లం, చింతపండు, తదితర వస్తువులను ప్లాస్టిక్ కవర్లలో ప్యాకింగ్ చేసి వారాల తరబడి అలానే ఉంచుతున్నారు. ప్లాస్టిక్ లో ఉన్న కెమికల్స్ అందులో చేరి రోగాల బారిన పడే అవకాశం చాలా ఉంది ఓ పక్క ప్రభుత్వాలు ప్లాస్టిక్ నిషేధించమని అధికారులకు జీవోలో ఆదేశించినప్పటికీ అధికారులు వాటిపై చర్యలు తీసుకోవడం ఏమిటని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ మున్సిపల్ అధికారులు స్పందించి పట్టణములో ప్లాస్టిక్ కవర్ లేకుండా చేసి ప్లాస్టిక్ రహిత పులివెందులగా నిలపాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉందని ఇందుకు కూడా ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలని చెప్పుకోవచ్చు.

ప్లాస్టిక్ కవర్లపై మున్సిపల్ చైర్మన్ వివరణ కోరగ పట్టణములో దాదాపు 70% పైన ప్లాస్టిక్ నివారించడం జరిగిందని కవర్లు అమ్ముతున్న దుకాణాలపై గతంలో దాడులు నిర్వహించి జరిమానా కూడా విధించడం జరిగిందన్నారు. తొందర్లో పులివెం దులలో ప్లాస్టిక్ కవర్ కనపడకుండా చూస్తామన్నారు. గతంలో ప్లాస్టిక్ కవర్లు వాడితే జరిగే నష్టాల గురించి ప్రజలకు వివరించడం జరిగిం దన్నారు. ఇందుకు ప్రజలు కూడా స్వచ్ఛందంగా సహకరించాలన్నారు.

# యోగ ఆసనాలు ద్వారా మేధోసంపతి పెరుగుతుంది

## ఆయుర్వేద డాక్టర్ పద్మనాభ రాజు



బద్వేల్ మేజర్ న్యూస్..ప్రస్తుత సమాజంలో ప్రజలు అనారోగ్య సమస్యల వల్ల ఎక్కువగా విద్యార్థులు యువకులు ఆందోళనకుగు రవుతు న్నారని వారి అనారోగ్య సమస్యలను తొలగిపోవాలంటే యోగ ఆసనాల ద్వారానే జబ్బులు నయంతో పాటు విద్యార్థులకు మేధా సంపతి జరుగుతుంది పెరుగుతుందని ఆయుర్వేద డాక్టర్ పద్మ నాగరాజు తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సంద ర్భంగా శనివారం కోటవీధిలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యువకుల కు యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించా మన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగం గా నెల రోజులపాటు యోగా క్లాసులు నిర్వహిస్తామని ఈ యోగకార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు. ప్రతి దినం యోగ చేయడం ద్వారా మనలో ఏవైనా ఆరోగ్య సమస్యల ఉన్నయెడల హరి తగ్గుముఖం పట్టి నయమవుతాయి అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో యోగా కార్యక్రమాలే కాకుండా యోగ పైవిద్యార్థుల కు అవగాహన యోగపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు యోగ పై శిక్షణ కార్యక్రమాలు విద్యార్థిని విద్యార్థులకు ఆట పోటీలు నిర్వహిస్తామన్నారు. చిన్నతనం నుండి యోగ ఆసనాలు నేర్పించడం వల్ల వాళ్ళ మేధా సంపతి పేరుగుతుందని అదేవిధంగా ఆరోగ్య సమస్య వల్ల ఇబ్బందులకు గురి కాకుండా శరీరం ఉల్లాసంగా ఉంటుందని వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. యోగా శిక్షణ కార్యక్రమానికి దాదాపుగా 25 మంది యువతి యువకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద కాంపౌండర్ సుబ్బయ్య ఉత్తమ సిబ్బంది పొట్టి గారి పల్లి ప్రభుత్వహొమియోపతి కాంపౌండర్ సురేంద్ర టేకూరుపేట యునాని కాంపౌండర్ సురేంద్ర సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

# నేతాజీ విద్యా మందిర హైస్కూల్ 2005-2006 విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కలసపాడు మేజర్ న్యూస్,నేడు మే 25 నేతాజీ విద్యా మందిర హైస్కూల్ (2005–2006 బ్యాచ్) విద్యార్థులు, 20 సంవత్స రాల తర్వాత ఒకసారి తిరిగి కలుసు కునేందుకు ప్రత్యేకంగా ఒక గెట్–టుగెదర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ 20 ఏళ్ల తరవాతి మధురమైన పునర్మిలన సమావేశం ఆదివారంఉదయం 9 గంటలకు చిట్ట మనో హర్ ఫంక్షన్ హాల్, కలసపాడులో జరుగ నుంది. ఈ వేడుకలో స్కూల్ టీచర్లు మరియు విద్యార్థులంతా పాల్గొననున్నారు. విద్యార్థుల జీవితాల్లో మలుపు తిప్పిన గురువులను మరల కలవడం, పాత మిత్రులతో ముచ్చటిం చడం ద్వారా ఆనందోత్సాహాల మధ్య ఈ కార్యక్రమం జరగనుంది. ఈ 20 ఏళ్ల అనం తరం జరిగే పునర్మిళన సమ్మేళనం ఎంతో భావోద్వేగభరితంగా, జ్ఞాపకాలను మళ్లీ తెచ్చేలా ఉండబోతోంది. పూర్వ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ వేడుకకు సన్నద్ధ మవు . నేతాజీ స్కాలర్స్ తరఫున కార్యక్రమం కోసం అన్ని ఏర్పాట్లు జరుపు తున్నట్టు ఉపాధ్యాయులు విద్యార్థులు తెలియజేశారు.

# బోడపాడు గ్రామంలో 36వ సప్తహ మహొత్సవాలు

## ఈ ఉత్సవాలలో జడ్పీ చైర్మన్ రామ గోవిందరెడ్డి ప్రత్యేక ఆకర్షణ

బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ బ్రహ్మంగారి మఠం మండలంలోని బోడపాడు గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ సీతారామ అభయ వీరాంజనేయ స్వామి వారి 36వ సప్తహ మహొత్సవాలు ఈనెల 22న ఘనంగా ప్రారంభమయ్యాయి. 1931లో నిర్మించిన ఆలయం 1960 లో తొలిసారిగా స్వామివారి వార్షికోత్సవాలు నిర్వహించగా, అప్పటి నుంచి ప్రతి సంవత్సరం హనుమాన్ జయంతి, పర్వదినం పురస్కరించుకొని ఉత్సవాలు శ్రద్ధాభక్తులతో నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది మహొత్సవాలు బ్రహ్మం గారి మఠం మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి, బీజీవేముల రామ సుబ్బారెడ్డి, ఆయన సతీమణి, బద్వేల్ ఎంపీపీ బిజివేముల రమణమ్మ, వారి ప్రత్యేక పూజలతో ప్రారంభమయ్యాయి. కార్యక్రమాన్ని నాగిశెట్టి పల్లె సర్పంచ్ వాకమల్ల అనంతరెడ్డి, బిజివేముల కృష్ణారెడ్డి, పర్య వేక్షిస్తున్నారు. శనివారం ఉదయం మూడవరోజు ఉత్సవాలలో భాగం గా కడప జిల్లా జడ్పీ చైర్మన్ ముత్యాల రామ గోవిందరెడ్డి స్వామివారిని దర్శించుకొని ఆలయ పర్యావరణాన్ని, ఉత్సవ ఏర్పాట్లను పరిశీలిం చారు. అనంతరం గ్రామస్థులు జడ్పీ చైర్మన్ ను పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామగోవింద రెడ్డి ఉత్సవాలకు ఆర్థిక సహాయంగా ఎద్దుల బండలాగుడు, పోటీలకు, గ్రామంలో జరుగుతున్న బోడపాడు ప్రీమి యర్ లీగ్ మెగా క్రికెట్ టోర్నమెంట్‌కు రూపాయలు 70,000 వేల నగదును ఆర్థిక సహకారం అందజేశారు. రెండో బహుమతిగా మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, రూ.30,000, ఎంపీపీ వీర నారాయణరెడ్డి సోదరుడు నాగేశ్వర్ రెడ్డి రూ.20,016 విరాళాలుగా ప్రకటించారు.



**క్రీడాకారులకు జడ్పీ చైర్మన్ ప్రోత్సాహం**

మెగా క్రికెట్ టోర్నీ సందర్భంగా జడ్పీ చైర్మన్ రామ గోవిం దరెడ్డి, బిజివేముల రామసుబ్బారెడ్డి, నేలటూరు సుబ్బారెడ్డి, స్వయంగా బ్యాట్ చేతబట్టి క్రీడాకారులతో కలిసి ఆడారు. అనంతరం వారంతా ఘనంగా చైర్మన్‌ను సన్మానించారు.

**సంస్కృతి -సంప్రదాయాల సమ్మేళనంగా బోడపాడు ఉత్సవాలు**

ఈ ఉత్సవాల సందర్భంగా గ్రామమంతా భక్తిశ్రద్ధలతో కళకళలాడుతోంది ఆలయ ప్రాంగణంలోనిరంతరం ఏడు రోజుల పాటు కొనసాగుతున్న కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షిస్తున్నారు. ఈ నెల 29న ఉత్సవాల చివరి రోజు ఎడ్ల పందాలు బండలాగుడు పోటీలు విజయవంతం చేయాలని కార్య నిర్వాహకులు కోరారు. కార్యక్రమంలో బోడపాడు గ్రామస్తులు, యూత్ పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఎల్ఐసి మేనేజర్ తలారి వెంకట సుబ్బయ్యకు సన్మానం



జమ్మలమడుగు మేజర్ న్యూస్: జమ్మలమడుగు శాఖ ఎల్ఐసిలో మేనేజర్ గా విధులు నిర్వహించి కడప మెయిన్ బ్రాంచ్ కి బదిలీపై వెళ్తున్న ఎల్ఐసి మేనేజర్ తలారి వెంకట సుబ్బయ్యను మాజీ బిజెపి యస్సి రాష్ట్ర మీడియా కన్వీనర్ మేకల ఆంజ నేయులు ఆధ్వర్యంలో శాలువా పూలదం డలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా మేకల ఆంజనేయులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా జమ్మలమడుగు బ్రాంచ్‌లో మేనేజర్‌గా విధులు నిర్వహించి ఎంతో మంది నిరుపేద విద్యార్థుల చదువు లకు ఆయన చేసిన ఆర్థిక సహాయ సహకా రం యువతకి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఆయన కడపకు బదిలీపై వెళ్లడం తమకు బాధ కలిగించే విషయం ఆయన ఎక్కడకు వెళ్లిన ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, గుళ్లకుంట ఓబయ్య, మేకల ఓబన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉన్మాదులకు ఉరి శిక్షే సరైన చర్య: డివైఎఫ్ఐ




జమ్మలమడుగు మేజర్ న్యూస్: సభ్య సమాజం తలదించుకునే విధంగా కంబాలదిన్నె లో పసి కందు పై కామాంధుడి పైశాచిక చర్య ఉందని అటువంటి ఉన్మాదులకు ఉరి శిక్షే సరైన చర్య అని జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్ తెలిపారు. శనివారం నాడు జమ్మలమడుగు లో స్థానిక ఎన్జీవో కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మైలవరం మండలం లోని కంబాలదిన్నె లో నాలుగేళ్ల పసికందును చిదిమేసిన కమాందుడిని ఉరి తియ్యాలని అన్నారు. ఆడపిల్లలకు,పసి పిల్లలకు, మహిళలకు ఇంట్లో, బయట, గుడిలో, బడిలో ఎక్కడా రక్షణ లేకుండా పోయిందని అన్నారు. ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు కాలయాపన లేకుండా తక్షణమే శిక్షలు కఠినంగా అమలుజరిగినప్పుడే ఇంకొకసారి పునరావృతం కాకుండా ఉంటాయని అన్నారు. చిన్నారి తల్లిదండ్రులుకు డివైఎఫ్ఐ తరుపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని అన్నారు. కామాంధుడుని కఠినంగా శిక్షించాలని డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నామని అన్నారు. సమావేశంలో కుమార్ బాబు పాల్గొన్నారు.

# నాలుగేళ్ల చిన్నారిపై కామాంధుడి అత్యాచారం

## ముళ్లపొదల్లో చిన్నారి మృతదేహం

## నిందితుడికి ఉరిశిక్ష పడేలా చేస్తాం : ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి





జమ్మలమడుగు మేజర్ న్యూస్:జమ్మలమడుగు నియోజక వర్గంలోని మైలవరం మండలం ఏ కంబాలదిన్నె గ్రామంలో ఓ వివాహ వేడుకలో ఓ కామాంధుడు 4 యేళ్ళ చిన్నారిపై అత్యాచారం చేసి ఆ పైన హత్య చేసి ముల్లపదల్లో పారవేశాడు. పోలీసుల వివరాల మేరకు ప్రొద్దుటూరు మండల పరిధిలోని అమృత నగర్ కాలనీకి చెందిన తప్పెట చెన్నయ్య కుటుంబీకులు జమ్మలమడుగు మండల పరిధిలోని మోరగుడిగ్రామానికి చెందిన వారి ఓ వివాహ కార్యక్రమంలో మైలవరం మండలం ఏ కంబాలదిన్నె గ్రామంలో పాల్గొన్నారు. పెళ్లి కుమార్తె స్నేహితుడు కే.రహమతుల్లా (26) అనే కామాంధుడు చిన్నయ్య కుమార్తెలు మోక్షిత (5), దీక్షిత (4) లను ఎత్తుకొని డ్యాన్సులు చేస్తూ వారితో స్నేహం పెంచు కున్నాడు. అనంతరం మద్యం మత్తులో చిన్నారి దీక్షితను ఎత్తుకెళ్లి అత్యాచారం చేశాడు చిన్నారి చనిపోవడంతో చుట్టుపక్కల ఉండే ముళ్ళ పోదల్లో చిన్నారి దీక్షిత మృత దేహాన్ని పాడవేసి ఏమీ తెలియనట్లు మళ్లీ వచ్చి ఆ గ్రామంలోని చర్చి వద్ద కూర్చున్నాడు. చిన్నారి తల్లి దండ్రులు పాపను వెతుకుతుండగా పాప తండ్రి ఆ కామాంధుడి చొక్కా పై రక్తపు మరకలు గుర్తించి నిలదీయడంతో అతను పారిపో సాగాడు ఇంతలో దీక్షిత తల్లి దండ్రులు బంధువులు అతన్ని పట్టుకొని దేహశుద్ధి చేశారు.దీంతో విషయం మొత్తం బయటపడినట్లు తెలిపారు. వెంటనే బంధువులు పోలీసులకు సమాచారం అంద జేయడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని నిందితున్ని అదుపులో తీసుకున్నారు. కానీ తమ చిన్నారిని ఇంత దారుణంగా చంపిన కామాంధుడు రహమతుల్లాను తమకు అప్పజెప్పాలని వాడి ప్రాణాలు తీస్తామని బంధువులు, గ్రామస్తులు పట్టుబట్టి అతని వదలలేదు. చివరకు పోలీసులంతా వారికి నచ్చజెప్పి నిందితున్ని అరెస్టు చేశారు. అనంతరం చిన్నారి మృత దేహాన్ని బంధువులుజమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తీసుకువచ్చారు.

**చిన్నారి ప్రాణాన్ని బలిగొన్న వాడికి ఉరి శిక్ష పడేలా చేస్తాం..**
**-ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి**

ముద్దులొలికే 4 సంవత్సరాల చిన్నారిని అత్యాచారం చేసి ప్రాణాలు బలి తీసుకున్న నిందితుడికి ఉరిశిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని, ఇలాంటి చర్యలు మరి ఎప్పుడు ఎవరికి జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర విప్ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం రాత్రి 7 గంటల సమయంలో ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ మైలవరం మండలం ఎ.కంబాలదిన్నె గ్రామంలో 4ఏళ్ల చిన్నారినీ ఓ కామాంధుడు అత్యాచారం చేసి బలి తీసుకున్న విషయం చాలా దారుణమని తెలిపారు.చిన్నారి మత దేహాన్ని చూసి వారి కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం చిన్నారి అంత్యక్రియల కోసం వెంటనే భాధిత కుటుంబీకులకు రూ.50 వేలు డబ్బులు అందజేశారు.ఈ దుశ్చర్యకు పాల్పడిన నిందితుడికి కోర్టు ద్వారా ఉరిశిక్ష పడేలా చూస్తానని ఈ విషయంపై ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి ఇలాంటి ఘోరాలు రాష్ట్రంలో ఎక్కడ జరగకుండా చిన్నారులపై లైంగిక దాడులు ఎవరూ చేయకుండా చిన్నారులకు, మహిళలకు రక్షణ చర్యలు కట్టుదిట్టం చేసేలా ప్రత్యేక చట్టాలు తీసుకువచ్చేలాముఖ్యమంత్రితో సంప్రదించి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి బాధితులకు హామీ ఇచ్చారు.

# వచ్చే మహానాడు కల్లా .. వైఎస్ఆర్సిపి పార్టీ ఖాళీ అవ్వడం ఖాయం

## పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి



పులివెందుల మేజర్ న్యూస్ మళ్లీ వచ్చే మహానాడు కల్లా వైసిపి పార్టీ ఖాళీ అవడం ఖాయమని, కడప మహానగరంలో మహానాడు కార్యక్రమాల పర్యటనలో పులి వెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ జగన్ మీద కేసులు అన్ని విచారణకు వస్తున్నాయని, వచ్చే ఎన్నికల్లో జగన్ పోటికె అనర్హుడు అవుతాడని, గాలి జనార్దన్ రెడ్డి లాగా జగన్ కూడా త్వరలోనే జైలుకు వెళ్తాడని, లిక్కర్ కేసులో జగన్, వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డి జైలుకెళ్లడం ఖాయం అని,మహానాడు పండుగ కోసం తెలుగు వారందరూ ఎదురు చూస్తున్నారు. మహానాడుకు కడపజిల్లా సర్వాంగ సుందరం గా ముస్తాబైందని, మహానాడును అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నాం మహానాడు పండుగ వచ్చే ప్రజలందరికీ అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. మహనాడుతో వైసీపీ నేతల వెన్నులో వణుకు మొదలైంది అందుకె కరోన అని చిల్లర రాజ కీయాలు చేస్తున్నారని, ఎవరు ఎన్ని అడ్డం కులు సృష్టించిన ఏది ఏమైనా మహానాడు చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా పండుగ వాతావరణం లో నిర్వహించడం జరుగుతుందన్నారు.

# చిన్నారిపై అత్యాచారం, హత్య ఘటనపై జిల్లా ఎస్పీ సీరియస్



జమ్మలమడుగు మేజర్ న్యూస్ :శుక్రవారం జమ్మలమడుగు నియోజకవర్గ పరిధిలోని మైలవరం మండలం ఎ.కంబాల దిన్నె గ్రామంలో నాలుగేళ్ల చిన్నారిపై ఓ కామాంధుడు అత్యాచారం చేసి, హత్య చేసి ముళ్ళ పొదల్లో పారవేసిన ఘటనపై కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి చేశారు. ఈ విషయంపై శనివారం జమ్మల మడుగు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని సందర్శించి నిందితుడిని అరెస్టు చేసి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుం టామని బాధిత తల్లిదండ్రులకు భరోసా కల్పించారు. మైలవరం మండలంలోని అనంతరం తలమంచిపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని కంబాలదిన్నె గ్రామంలో ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు పురోగతి పై దర్యాప్తు అధికారి, జమ్మల మడుగు డి.ఎస్పీ వెంకటేశ్వర రావును వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఎస్పీ మాట్లాడుతూ మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాల కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు జమ్మలమడుగు డిఎస్పీ వెంకటేశ్వర రావు, జమ్మలమడుగు రూరల్ సి.ఐ గోపాల్ రెడ్డి, అర్బన్‌సిఐ లింగప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్య భవిష్యత్తుకు పునాది

## కడప ఎంపీ వై యస్ అవినాష్ రెడ్డి



వేంపల్లె, మేజర్ న్యూస్: విద్య అనేది భవిష్యత్తుకు పునాది లాంటిదని కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం వేంపల్లె పట్టణంలోని మధురెడ్డి కళ్యాణ మండపంలో అట్టహాసంగా సంశిద్ద్ సతీష్ రెడ్డి పాఠశాలలో టాటా కంపెనీ వారు క్లాస్ ఎడ్జ్ ఇంప్రింట్స్ సంస్థతో భాగస్వామ్యం జరుపుకుంటూ సంశిద్ద్ సతీష్ రెడ్డి పాఠశాల పాఠశాల ఫౌండర్ ఛైర్మన్ సతీష్ కుమార్ రెడ్డి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థుల భవిష్యత్తు కోసం డిజిటల్ మరియు వ్యక్తిగతీకృత విద్యా పరిష్కారాలను పరిచయం చేస్తూ నూతన కోర్సులను ప్రారంబించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కోర్సులను ప్రారభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో విద్య అనేది ప్రతి ఒక్కరికి అవసరమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు కూడ విద్యార్థులకు నచ్చిన విధంగా విద్య పట్ల ప్రోత్సహం అనేది ఇస్తే గొప్పవారు అవుతారన్నారు.విద్యార్థుల్లో సృజనాత్మకత లాంటి విద్య అనేది ఉంటే ప్రపంచాన్ని జయించవచ్చన్నారు.2009లో ఏర్పాటు చేసిన సంసిద్ద్ గ్రూపు అనేక రాష్ట్రాల్లో పాఠశాలలను నెలకోల్పడం జరిగిందని చెప్పారు. సంసిద్ద్ పాఠశాల గ్రూపు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారికి కూడ విద్యను అందించాలనే ఉద్దేశంతో వేంపల్లెలో సంసిద్ద్ సతీష్ రెడ్డి పేరుతో పాఠశాలను నెలకోల్పడం సంతోషంగా ఉందన్నారు.సంసిద్ద్ గ్రూప్ ఆఫ్ పాఠశాలలకు టాటా క్లాస్ ఎడ్జ్ సహకారం ఇచ్చిందన్నారు. టాటా క్లాస్ఎడ్జ్ అనేది విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యం పెంపొందించేందుకు ఒక మైలు రాయిని సూచిస్తుందన్నారు. విద్యార్థులకు మంచి నాణ్యత గల విద్యను అందించేందుకు పాఠశాల సిబ్బంది కృషి చేయాలన్నారు.విద్యార్థులను భవిష్యత్తులో ఉన్నత స్థాయి చేరాలంటే వారికి ఇష్టం ఉన్న కోర్సుల్లో చదివించాలని ఎంపీ సూచించారు.విద్యార్థులు స్పోర్ట్స్,మ్యుజిషియన్,సివిల్స్ ఇలా తమకు ఇష్టమైన వాటిని తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంసిద్ద్ పాఠశాల గ్రూపు ఛైర్మన్ వాసా శ్రీనివాసరావు, జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి,మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు,రీజనల్ కోఆర్డినేటర్ అంజాద్ బాష, స్కూల్ సెక్రటరీ,జాయింట్ సెక్రటరీలు తుషార్ నాగిరెడ్డి,రోహన్ నాగిరెడ్డి, ప్రిన్సిపల్ పరిమళ, చైతన్యతో పాటు వైసీపీ నేతలు,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మహానాడును విజయవంతం చేయండి

వేంపల్లి, మేజర్ న్యూస్: ఈ నెల 27, 28, 29 తేదిలలో కడప జిల్లాలో జరుగుతున్న మహానాడు కు బ్రాహ్మణులు అధిక సంఖ్యలో హాజరై మహానాడు విజయం లో పాలు పంచుకోవాలని బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు రఘునాథరావు, ప్రసాదరావు ఒక ప్రకటన లో కోరారు. 43 సంవత్సరాల తెలుగుదేశం ప్రస్థానం లో మొదటిసారిగా కడప లో ఈ కార్యక్రమం నిర్వహించడం కడప జిల్లా ప్రజల అదృష్టం అని, కడపలో జరిగే కార్యక్రమంకు అధిక సంఖ్యలో హాజరు అయి విజయవంతం చేయాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. దేశం లో ఎక్కడ లేని విధంగా బ్రాహ్మణులకు ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి బ్రాహ్మణ అభ్యున్నతికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన ఘనత తెలుగుదేశం పార్టీది అని అన్నారు. రానున్న కాలంలో బ్రాహ్మణ సంక్షేమం కోసం, ఉపాధి ఉద్యోగాలు కోసం, సమస్యల పరిష్కారం కోసం కలసి కట్టుగా నిలబడవలసిన బాధ్యత మన అందరిపై ఉందని కోరారు.

## మహానాడు విజయవంతం ఎమ్మెల్యే దంపతులకు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ప్రసాదం అందజేత

### తెలుగుదేశం పార్టీ నాయకులు మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**కడప, మేజర్‌న్యూస్ :** కడపలో నిర్వహించే మహానాడు విజయవంతం కావాలని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి పూజలు నిర్వహించి స్వామి లడ్డును తెలుగుదేశం నాయకులు మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా టిడిపి అధ్యక్షుడు ఆర్. శ్రీనివాసుల రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడపలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 43వ మహానాడు కార్యక్రమం విజయవంతం కావాలని తిరుమల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు, శుభాలు కలగాలని మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కోరానన్నారు. మహానాడు కార్యక్రమాన్ని ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు, పార్టీ కుటుంబ సభ్యులు, తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘాలన్నీ కడప నియోజకవర్గ నుండి లక్షలాదిగా తరలివచ్చి మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## అత్యాచారానికి బాధ్యుడైన వ్యక్తిని వెంటనే ఉరి తీయాలి

### విద్యార్థి యువజన సంఘాలు డిమాండ్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని గాంధీ రోడ్ లోని జాతిపిత మహాత్మా గాంధీ గారికి విగ్రహం వద్ద పిఎస్వైఎఫ్(ప్రగతిశీల విద్యార్థి యువజన సమైక్య), ఎన్ డి ఎస్ ఎఫ్(నేషనల్ డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి మహాత్మా గాంధీ విగ్రహానికి డిమాండ్స్ తో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి యువజన సంఘాల నాయకులు ఓబులేసు కత్తి, రమేష్, బయన్నలు మాట్లాడుతూ మైలవరం మండలం లోని కంబాలదిన్నె గ్రామంలో పెళ్లి నిమిత్తం ప్రొద్దుటూరు చెందిన ఒక దళిత కుటుంబం వెళితే ఆ కుటుంబానికి సంబంధించిన నాలుగేళ్ల చిన్నారిని మోరగుడికి చెందిన రహమతుల్లా అనే వ్యక్తి అతి దారుణంగా కిరాతకంగా అత్యాచారం చేసి హత్య చేసిన ఘటన జరగడం జరిగిందని, దీనిని విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఖండిస్తున్నామని తెలిపారు. ఇంతటి దుర్మార్గానికి పాల్పడిన రహమతుల్లాను వెంటనే భారతీయ న్యాయ సంహిత చట్టం ప్రకారము ఉరితీయాలని డిమాండ్ చేశారు. చిన్నపిల్లలని కూడా చూడకుండా చిదిమేసే ఇలాంటి కామాంధులను సమాజంలో తిరగనియ్యరాదని ఇలాంటి వారిపై ఫోక్సో కాకుండా ఇంకా ప్రత్యేకమైన చట్టాలను ఉపయోగించాలని ఈ సంఘటనపై రాష్ట్ర ఎస్సీ కమిషనర్, మహిళా కమిషన్ గారు కలుగా చేసుకుని అతనికి ఉరి శిక్ష పడేలాగా కృషి చేయాలని దళిత కుటుంబానికి చెందిన ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకొని వారికి ఓదార్పు నివ్వాలని వారి కుటుంబానికి తక్షణ ప్రభుత్వ సహాయం అందించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో ఆడపిల్లలకు ఆడవారికి పూర్తి స్వాతంత్ర్య స్వేచ్ఛ ఇంకా రానట్టు ఆడ మహిళ ఒంటరిగా తిరగాలంటే ఎంతో మంది కామందులను దాటి వెళ్లాల్సిన పరిస్థితి ఈ కాలం సంభవించింది దీనిపై కూడా ప్రభుత్వం చొరవ చూపి ప్రత్యేకమైన మహిళా చట్టాలతో విద్యార్థులను చిన్నపిల్లలను అందులో ముసలి మహిళలను యువతులను కాపాడాలని ఇలాంటి సంఘటనలు కడప జిల్లాలో మరోసారి పునరావృతం కాకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందని సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన నాయకులు పవన్, చందు,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ మోడల్ డీఎస్సీ పరీక్షను సద్వినియోగం చేసుకోండి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 28 న జరిగే మోడల్ డీఎస్సీ పరీక్షను నిరుద్యోగ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డీఈవో మీనాక్షి తెలిపారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే మోడల్ డీఎస్సీ పరీక్ష కరపత్రాన్ని ప్రొద్దుటూరులో ని డిప్యూటీ డిఇఓ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఇఓ మీనాక్షి మాట్లాడుతూ ముందుగా మోడల్ డీఎస్సీ పరీక్ష నిర్వహిస్తున్న డివైఎఫ్ఐ వారికి అభినందనలు తెలుపుతున్నానన్నారు. పోరాటాలు, ఉద్యమాలు వంటి మాత్రమే కాకుండా నిరుద్యోగులకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించడం మంచి విషయం అన్నారు. అభ్యర్థులకు ప్రభుత్వం నిర్వహించే డీఎస్సీ పరీక్షకు నమూనా డీఎస్సీ పరీక్ష చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అందరూ ఈ నమూనా పరీక్షను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ మాట్లాడుతూ ఈనెల 28 నిర్వహించే మోడల్ డీఎస్సీ పరీక్షలో నిరుద్యోగ అభ్యర్థులందరూ పాల్గొని పరీక్షను సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ పరీక్ష కేవలం ఎస్జిటి అభ్యర్థులకు మాత్రమే నిరుద్యోగ అభ్యర్థులు గమనించాలని కోరారు. ఈ ప్రశ్నపత్రాన్ని ప్రముఖ విద్యావేత్త మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు చేత తయారు చేయబడుతుందని రేపు ప్రభుత్వ నిర్వహించే డీఎస్సీ పరీక్షకు ఈ నమూనా పరీక్ష ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. పరీక్ష జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని నిరుద్యోగ అభ్యర్థులు గమనించాలని కడపలో వెంకట సాయి కోచింగ్ సెంటర్ యుటిఎఫ్ భవన్ నందు ప్రొద్దుటూరు సృజన్ కోచింగ్ సెంటర్ నందు జమ్మలమడుగు ఎస్పీ డిగ్రీ కాలేజ్ నందు బద్వేలు గౌతం కాలేజీ నందు పరీక్ష కేంద్రాలుగా నిర్వహించడం జరుగుతుందని పేర్లు కూడా 50 రూపాయలు ఎంట్రీ ఫీజు చెల్లించి నమోదు చేసుకోవాలని కోరుతున్నామన్నారు. సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు కడప 9912758515, 966664330, ప్రొద్దుటూరు 8008087023, జమ్మలమడుగు 9912758515, 9100995538, బద్వేలు 9059414222, 779950626227, ఫోన్ నెంబర్లను సంప్రదించాలని అన్నారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మీరా కుమార్, విశ్వనాథ్ పాల్గొన్నారు.

## కథలు జీవిత వాస్తవాలను స్ఫురింపజేయాలి

### కథారచయిత డాక్టర్ శ్రీనివాసమూర్తి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** కథలు జీవిత వాస్తవాలను స్ఫురింపజేయాలని కథా రచయిత డాక్టర్ శ్రీనివాసమూర్తి అన్నారు. పిల్లల కోసం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు కథా వసంతం 2కె25 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదట టాట్ యాక్టివిటీని చంద్రశేఖర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటి సెషన్ కథల్లో మానవ సంబంధాలు గురించి డాక్టర్ శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ కథల్లో సాహస కథలు, జంతువుల నీతి కథలు, విద్యా బోధన కథలుగా విభజించి ఉంటాయని, కథల ద్వారా ఊహాశక్తి పెరుగుతుందని, ఇది విద్యార్థులకు కీలకమైనదని వివరించారు. సైన్స్ ఆవిష్కరణలన్నీ ఊహచేసిన తర్వాత నిరూపించబడినవే. ఏ ఒక్క మనిషి ఒక్కరిగా బతకలేరు. మనకితోడుగా కుటుంబం, సమాజం తోడుగా ఉంటుందని మన చుట్టూ ఉన్న వారితో, ప్రకృతిలో ఉన్న జంతువులతోనూ, ప్రాణకోటితో ఏర్పడినవే మానవ సంబంధాలని, కథల్లో మానవ సంబంధాలు కీలకమైనవని అన్నారు. కథల్లో వ్యక్తులు, సంభాషణలు కీలకమని అన్నారు. కథల్లో పర్యావరణ స్పృహపై ప్రముఖ కథా రచయితలు దాదాహయత్ మాట్లాడుతూ పర్యావరణం అంశాలను కథల్లో జోడించడం ద్వారా ప్రజలందరికీ పర్యావరణ పరిరక్షణకు తోడ్పడవచ్చునన్నారు. పర్యావరణంపై కథలు ఈమధ్య కాలంలో తక్కువగా వస్తున్నాయని, దీనిపై మరింత కృషి జరగాలని అన్నారు. ప్రముఖ కథా రచయిత కావూరి మారుతి విద్యార్థుల్లో దాగి వున్న కథా నైపుణ్యాలను బయటితీసే విధంగా కార్యక్రమాన్ని నడిపారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్ మాట్లాడుతూ పిల్లల్లో సృజనాత్మకతను పెంచేందుకు కథా వసంతం ఉపయోగపడుతుందని, కథా వర్క్ షాప్ ద్వారా విద్యార్థులు రాసే కథలతో పుస్తకాన్ని తీసుకురాబోతున్నామని చెప్పారు. కార్యక్రమంలో జెవివి నాయకులు సునీత, జిల్లా ఉపాధ్యక్షుడు మురళీగుప్త, జిల్లా నాయకులు మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, రాజేష్, శిరీష, వేంపల్లి రాజశేఖర్, మీనా తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికను హత్యాచారం చేసిన నిందితుని కఠినంగా శిక్షించాలి

### ఏపీ ఎమ్మార్పీఎస్, ఆర్ఎస్ఓ విద్యార్థి ప్రజా సంఘాల డిమాండ్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** అభం శుభం తెలియని బాలికను అత్యాచారం చేసిన నిందితుని కఠినంగా శిక్షించాలని ఏపీ ఎమ్మార్పీఎస్ బ్రహ్మయ్య వర్గం కడప జిల్లా అధ్యక్షులు గడ్డం నరసింహులు, రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, మైలవరం మండలం ఏ కంబాలదిన్నె గ్రామానికి వివాహానికి వచ్చిన అమృత నగర్ కు చెందిన ఇద్దరు దంపతుల మూడేళ్ల వారి కుమార్తెతో వివాహానికి హాజరయ్యారు పాప ఆడుకునే సమయంలో కంబాలదిన్నెకు చెందిన నిందితుడు అభం శుభం తెలియని వచ్చిరాని మాటలతో ఏమి తెలియని చిన్నారిని తీసుకెళ్లి అత్యాచారం చేసి హత్య చేయడం చాలా బాధాకరమని జీర్ణించుకోలేని విషయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల ఆవేదన వెలకట్టలేనిదని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయం పైన పూర్తిస్థాయిలో చర్యలు తీసుకొని అన్యాయం జరిగిన ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోని వారికి న్యాయం చేయాలని వారు తెలిపారు. ఇప్పటికైనా తల్లిదండ్రులు సమాజంలో జరుగుతున్న రకరకాల సంఘటనలను పరిగణలోకి తీసుకొని పిల్లల పట్ల పూర్తిస్థాయిలో జాగ్రత్త వహించాలని వారన్నారు. బాలికపై ఇంతటి దారుణానికి ఒడిగట్టిన నిందితుని కఠినంగా శిక్షించి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని తెలిపారు.

## యోగాతో ఏకాగ్రత



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** యోగాతో ఏకాగ్రత లభిస్తుందని యోగా గురువు బి. తిరుపతయ్య తెలిపారు. శనివారం 2025 మే 21 నుండి జూన్ 20 వరకు నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్, ప్రొద్దుటూరు పశువైద్య కళాశాల లో ధ్యానం, ప్రాణాయామం మరియు మైండ్‌ఫుల్నెస్ వర్క్ షాప్‌ను నిర్వహించారు. ప్రొద్దుటూరు శ్రీ వివేకానంద యోగా ఇన్‌స్టిట్యూట్ మరియు శ్రీ వివేకానంద యోగా %డ% హెూలిస్టిక్ హెల్త్ సొసైటీ నుండి వచ్చిన యోగా గురువు బి. తిరుపతయ్య విద్యార్థులకు యోగా, ప్రాణాయామం మరియు ధ్యానం మనస్సు ఆరోగ్యం, అంతర్గత సమతుల్యతను మెరుగు పరచడంలో ఎంత ముఖ్యమైనవో వివరించారు. యోగా శారీరక స్థైర్యం, వాడుదల మెరుగుపరచడమే కాక, ఒత్తిడి తగ్గించడం, ఏకాగ్రత పెంపొందించడం, భావోద్వేగ సమతుల్యతను సాధించడంలో కూడా సహాయపడుతుందని ఆయన పేర్కొన్నారు. యోగాను నిత్య జీవితం లో భాగంగా చేసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన జీవనశైలి, సానుకూలమైన దృక్పథం కలుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి ఇందిర, కళాశాల అధ్యాపకులు వాణి, శ్రీవాణి, మేఘన పాల్గొన్నారు.

## పునగాని మనోజకుమార్ యాదవ్ జన్మదినం సందర్భంగా అన్నదానం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమంలో శుక్రవారం చిట్వేలి మం డలం గురుగు పల్లి గ్రామ వాస్తవ్యులు యదువంశ వృక్షం కువైట్, ఉద్య కుటుంబ సభ్యులు పునగాని వెంకటేష్ యాదవ్, పునగాని రమాదేవి కుమా రుడు పునగాని మనోజకుమార్ యాదవ్ 18వ పుట్టినరోజు సందర్భంగా ఉద్య ఆర్గనైజేషన్ స్టేట్ మహిళా అధ్యక్షురాలు శూలం లక్ష్మీదేవి చేతుల మీదుగా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా శూలం లక్ష్మీదేవి మాట్లాడుతూ ఉద్య, యదు వంశ వృక్షం ఆంధ్ర తెలంగాణ లో ఎన్నో సేవా కార్యక్రమాలు అందించారని కొనియాడారు ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంత్ యాదవ్ మరియు హుస్సేన్ పాల్గొన్నారు.

## సుఖ సంతోషాలతో వర్ధిల్లండి

**వధూవరుల జంటలను ఆశీర్వదించిన ఎంపీ వైయస్అవినాష్ రెడ్డి**



**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణంలో జరిగిన పలు వురి వివాహ కార్యక్రమాల్లో ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి హాజరు కాలేకపోవడం తో శనివారం వారి నివాసాలకు వెళ్లి వధూవరులను ఆశీర్వదించారు. వంకబడి వి.రవి కిషోర్ నాయుడు, విజయ లక్ష్మీ దంపతుల కుమారుడు పవన్ సాయి కిషోర్ నాయుడు, లయ మాధురి లను, మారుతి హాల్ సమీపంలో ఉన్నరజినీ ఫాన్సీ స్టోర్ యజమాని సుంకు రజినీ కాంత్,సుంకు లక్ష్మీ కుమార్తె సాయి వెన్నెల , కాంబోజి హరి, దేవిల కుమారుడు కంబోజి గంగా నిఖిల్ దంపతులను, నేడుజరగబోయే కావేటి గంగన్న కుమారుడు కే బాబు, మహాలక్ష్మి ల కుమార్తె మానస పెళ్ళి కుమారుడు మహేష్ లను ఎంపీ అవినాష్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి లు నూతన వధూవరులను అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు. అనంతరం వైకాపా సీనియర్ నాయుడు బంగారు అంగడి నాగేశ్వరరావు ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా వారిని పలకరించారు. అంతకు ముందుగా సాయి వెన్నెల, గంగా నిఖిల్ బుద్ధుని విగ్రహాన్ని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, గంగాధర్ రెడ్డి, పార్నపల్లె కిషోర్, కోడి రమణ, సోపాల వీర, తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

### మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు చేపట్టాలి

**కడప - మేజర్‌న్యూస్ :** కడప పట్టణం లోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం మావోయిస్టు కేంద్ర కార్యదర్శి నంబళ్ళ కేశవరావుతో సహా 27 మంది ఆదివాసీలు, మావోయిస్టులను ఎన్కౌంటర్ పేరుతో కేంద్రసాయుధ బలగాలచే హత్య చేయించారని, దీనిపై వెంటనే న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ వామపక్ష ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన జరిపారు. ఆమానుషమైన పద్ధతిలో ఆపరేషన్ కగార్ ను కేంద్ర ప్రభుత్వం, రాజ్యాంగ నిబంధనలను కాలరాస్తూ, గిరిజనులన హత్యాకాండను అమలుపరుస్తోందనీ, దేశ పౌరులను, ఆదివాసీలను హత్య చేసి కార్పొరేట్ సంస్థలకు విలువైన అటవీ సంపద, ఖనిజ వనరులను ధారాదత్తం చేస్తున్నాయని వక్తలు మండిపడ్డారు. 'ఆపరేషన్ సింధూర్' ను అమెరికా జోక్యంతో నిలిపివేసి పాకిస్తాన్తో చర్చలకు పూనుకుంటున్నారు గానీ, స్వంత దేశంలో మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు చేపట్టకుండా మోదీ ద్వయం కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి. ఈశ్వరయ్య పేర్కొన్నారు. సిపిఐఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ విధానాలతో ఆదివాసీలను తమ జీవనోపాధుల నుండి పరాయికరణ చేస్తోందన్నారు. రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నాయకులు రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్, బిజెపి పార్టీ విధానాలతో రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కారని, ప్రజాస్వామ్యాన్ని గొంతు నులిమేశారని చెప్పారు. విరసం రచయిత వరలక్ష్మి మాట్లాడుతూ మావోయిస్టులను అంతమొందించే పేరుతో హత్యాకాండకు పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వం, బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో ప్రజానాయకుల ప్రాణాలను హరిస్తోందని, మృతి చెందిన వారి శవాలను అగౌరవపరుస్తూ, కుటుంబ సభ్యులకు శవాలను అప్పగించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఈ హత్యాకాండను ప్రజలు, మేధావులు ఖండించాలని కోరారు. ఈ




కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, వెంకట్ శివ, పౌర హక్కుల సంఘం నాయకులు సి. వెంకటేశ్వర్లు, సురేష్ బాబు, రెడ్డయ్య, రవిశంకర్, ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ గుర్రం గోపాల్, డాక్టర్ డాక్టర్ ఓబుల్ రెడ్డి ,మల్లెల భాస్కర్ , జన విజ్ఞాన వేదిక నాయకులు శివరాం ,కార్మిక సంఘ నాయకులు %ఔ%. రాము , రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నాయకులు ప్రసాద్, ప్రగతిశీల కార్మిక సంఘం నాయకులు 'సృజన' శ్రీనివాసరెడ్డి, సిఐటియు నాయకులు సుంకర రవి, కామనూరు శ్రీనివాసరెడ్డి, విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు మల్లికార్జున్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్ లోక్సత్తా నాయకులుకృష్ణ, ఎరుకల హక్కుల పోరాట సమితి నాయకులు ద్రాక్షం శ్రీనివాసులు, బీసీ సంఘం నాయకులు ఓబులేష్, మహిళా సంఘం నాయకురాలు అరుణమ్మ ,తస్లీమ్ ,లక్ష్మీదేవి, భాగ్యలక్ష్మి, రాష్ట్ర అధ్యక్షులు వలరాజు, రాయలసీమ విద్యార్థి సంఘం నాయకురాలు హరిత, ప్రజాస్వామ్యవాది గోవిందరాజులు, బంజారా సంఘం నాయకులు శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో అంతర్గత ఆరోగ్య సమతుల్యత సాధ్యం

**ఎర్రగుంట్ల ఎంపీడీవో భవనంలో యోగా వర్క్ షాప్**

**ఎర్రగుంట్ల ఎంపీడీవో వెంకటరమణయ్య**



**యర్రగుంట్ల రూరల్, మేజర్‌న్యూస్:** యోగ చేయడం వల్ల శారీరక సమతుల్యత సాధ్యమవుతుందని ఆరోగ్యం కుదుటపడుతుందని ఎంపీడీవో వెంకట రమణయ్య తెలిపారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల సందర్భంగా ఎంపీడీవో సభా భవనంలో యోగా వర్క్ షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా, ప్రాణాయామం , ధ్యానం, మనస్సు , ఆరోగ్యం, అంతర్గత సమతుల్యతను మెరుగుపరచడంలో ఎంత ముఖ్యమైనవో వివరించారు. యోగా శారీరక స్థైర్యం మెరుగు పరచడమే కాక, ఒత్తిడి తగ్గించడం, ఏకాగ్రత పెంపొందించడం , భావోద్వేగ సమతుల్యతను సాధించడంలో కూడా సహాయపడుతుందని ఆయన పేర్కొన్నారు. యోగాను నిత్య జీవితం లో భాగంగా చేసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన జీవనశైలి మరియు సానుకూలమైన దృక్పథం కలుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డి రహమతుల్లయ్య మండల సచివాలయ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతుల ఉత్సవాలు



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ : సింహాద్రి పురం గ్రామంలో శ్రీ చౌడే శ్వరి ఆలయంలో శనివా రం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి జ్యోతుల బిందు సేవ కార్య క్రమం ఉత్సవంలా నిర్వ హించారు. ఈ కార్యక్రమా ల్లో భాగంగా అమ్మ అమ్మ వారికి ప్రత్యేక పూజలు కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాల అనంతరం అమ్మవారు ప్రత్యేక అలంకారంలో దర్శనాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు కళాకారులు కొత్తూరు ఆలయ నిర్వహకులు పూజ కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలి

**విభజన హామీలను విస్మరిస్తే ఉద్యమం తప్పదు - ఉక్కు సాధన సదస్సులో ఇండియా కూటమి నేతల హెచ్చరిక**




**కడప - మేజర్‌న్యూస్ :** ఈనెల 26 నుండి 29వరకు కడపలో టీడీపీ మహానాడు జరుగుతున్న నేపద్యంలో జిల్లా ప్రజల ఆకాంక్ష కడపలో ఉక్కుఫ్యాక్టరీ ఏర్పాటుపై స్పష్టమైన ప్రకటన చేసి, విభజన హామీలు అమలు చేసి, పెండింగ్ లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తి కి తగినన్ని నిధులు కేటాయించి కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధిని చాటుకోవాలని శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అధ్యక్షతన జరిగిన ఉక్కుసాదన సధస్సులో ఇండియా కూటమి నేతలు ఎన్ తులసి రెడ్డి, జి ఈశ్వరయ్య, కత్తి నరసింహారెడ్డి, జి చంద్రశేఖర్, డాక్టర్ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్య కరువులతో తల్లడిల్లుతున్న రాయలసీమ కేంద్ర బిందువు కడప జిల్లాలో 20వేల కోట్ల అంచనా వ్యయంతో, 10లక్షల టన్నులు సామర్థ్యంతో ప్రత్యక్షంగా 25వేలు, పరోక్షంగా 1 లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్న సంకల్పంతో దివంగత ముఖ్యమంత్రి డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి 2007 జూన్ 10వ తేదిన జమ్మలమడుగు మండలం, వేమగుంటపల్లి, తుముగుంటపల్లి, బొమ్మేపల్లి, అంబవరం, చిటిమిటిచింతల వద్ద ఓబుళాపురం మైనింగ్ కంపెనీ (ఒయంసి) అధినేత గాలి జనార్ధన్ రెడ్డి అధ్వర్యంలో బ్రహ్మణి ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి శంఖుస్థాన చేశారు. ఒప్పందం ప్రకారం స్టీల్ ప్లాంట్ నిర్మాణం పూర్తి చేయకుండా ప్రభుత్వ నిభందనలను ఉల్లంఘించారన్న ఆరోపణలతో కేటాయింపులన్నీ రద్దు చేయబడ్డాయి. బ్రహ్మణి స్టీల్ ప్లాంట్ స్థానంలో ప్రభుత్వమే ఉక్కు ఫ్యాక్టరీ చేపట్టాలని సిపిఐ, ప్రజాసంఘాల నేతృత్వంలో ధర్నాలు, పికెటింగ్లు, నిరాహారదీక్షలు, పాదయాత్రలు, సంతకాల సేకరణ, మానవహారాలు రౌండ్ టేబుల్ సమావేశాలు దశలవారి పోరాటాలు చేపట్టి సియం నుండి పియం వరకూ కదిలించడం వల్ల 2014లో మార్చి 1న రాష్ట్ర విభజన బిల్లులో ఉక్కుఫ్యాక్టరీ చేర్చడం జరిగింది.రాష్ట్ర విభజనానంతరం 2014 మే 7న జరిగన సాధారణ ఎన్నికల్లో రాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడు కేంద్రంలో మోడీ అధికారంలోకి రావడం జరిగింది. రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచన ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు కేంద్రం సుముఖత వ్యక్తం చేయలేదని, సీఎం రమేష్ నేతృతంలో నిరాహార దీక్షలు చేపట్టి, దీక్ష విరమణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వమే 2018 డిసెంబర్ 27న మైలవరం మండలం, కంబాల దిన్నెలో 18000 కోట్ల అంచనా వ్యయంతో 30 లక్షల టన్నుల సామర్థ్యంతో రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి శంఖుస్థాపన చేసి 3000 ఎకరాల భూమిని కేటాయించింది కానీ పరిశ్రమ ఏర్పాటు కాలేదన్నారు. తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అయినప్పటికీ కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుపై కదలిక లేదు గాని ఉక్కు కోసం దీక్ష చేసిన సీఎం రమేష్ ప్రాతినిధ్యం వహించి అనకాపల్లిలో మిట్టల్ కంపెనీ ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు చక చక పనులు సాగుతున్నాయన్నారు.2019 ఏప్రిల్ 11న జరిగిన సాధారణ ఎన్నికల్లో వై.యస్. జగన్ మోహన్రెడ్డి అధికారంలోకి రావడంతో 2019 డిసెంబర్ 23న జమ్మలమడుగు మండలం, సున్నపురాల్లపల్లె వద్ద 15000 కోట్ల అంచనా వ్యయంతో, 30 లక్షల టన్నుల సామర్థ్యంతో ఏపి ఇంటిగ్రేటెడ్ హైగ్రేడ్ స్టీల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి ముచ్చటగా మూడో ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేశాడు. ఫ్యాక్టరీ కోసమని మరో 3వేల ఎకరాల భూమిని, ఏపిఎంసి ద్వారా ఓబుళాపురం మైనింగ్ గనులు, గండికోటనుండి నీటిని కేటాయించి మూడు సంవత్సరాలయినా ఎలాంటి నిర్మాణానికి నోచుకోలేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్.కె రామకృష్ణ నేతృత్వంలో చేపట్టిన పాదయాత్రతో రాష్ట్ర ప్రభుత్వం ఆగమేఘాలమీద జె. ఎస్. డబ్లు (జిందాల్) స్టీల్ యాజమాన్యంతో ఒప్పందం చేసుకుని నాలుగోసారి శంఖుస్థాపన చేశారు కానీ నిర్మాణం చేయలేకపోయారు. ఈనేపద్యంలో తరతరాలుగా దగాపడ్డ, వెనకబడ్డ రాయలసీమలో కడప ఉక్కుఫ్యాక్టరీ ఏర్పాటు పై ఓటమి ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సభ్యులు ఎన్ వెంకట శివ, వి వీరశేఖర్, ఎల్ నాగ సుబ్బారెడ్డి, పి సుబ్బరాయుడు, జి వలరాజు, ఎన్ విజయలక్ష్మి, జి వేణుగోపాల్, కేసీబాదుల్లా, శ్రీరాములు, గంగా సురేష్, వెంకట్రాముడు, మద్దిలేటి, మునయ్య, పడిగే వెంకటరమణ, భాగ్యలక్ష్మి, బ్రహ్మం, భాస్కర్, ఇమ్మానియేల్, షావలి, యానాదయ్య, సిపిఎం నాయకులు అన్వేష్, లోక్సత కృష్ణ, ఏఐవైఎఫ్ ప్రభాకర్, నాగేంద్ర, ప్రదీప్, ఏఐఎస్ఎఫ్ అరుణ్, పీటర్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి అత్యాచార ఘటన బాధాకరం

**బాధ్యుడైన వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకోవాలి**
**వైస్సార్సీపీ కడప జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి రుద్రసేనారెడ్డి**



**యర్రగుంట్ల రూరల్, మేజర్‌న్యూస్:** మైలవరం మండలం కంబాలదిన్నె గ్రామంలో జరిగిన నాలుగేళ్ల చిన్నారి పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఉరిశిక్ష వేయాలి అని వైఎస్ఆర్సిపి జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి రుద్రసేనారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు . ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటి నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లో మహిళలకు రక్షణ లేకుండా పోయింది అని తెలిపారు. ప్రభుత్వం వచ్చి సంవత్సరం లోపే ఇది కడప జిల్లా లో రెండవ అత్యాచారం అని తెలిపారు. బద్వేల్ ఘటన మరువక ముందే కడప జిల్లా ప్రొద్దుటూరు అమృత నగర్ కు చెందిన దంపతుల నాలుగేళ్ల చిన్నారితో మైలవరం మండలం కంబాలదిన్నె గ్రామంలోని వివాహానికి హాజరుకాగా చిన్నారి ఆడుకునే సమయంలో కంబాలదిన్నె కు చెందిన నిందితుడు అభం శుభం తెలియని వచ్చిరాని మాటలతో చిన్నారిని తీసుకెళ్లి అత్యాచారం చూసి హత్య చేయడం జీర్ణించుకోలేని చర్య అని అన్నారు . దీనిని పూర్తిగా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఖండిస్తోందని ఇంతటి దుర్మార్గానికి పాల్పడిన నిందితుడిని వెంటనే తగిన శిక్ష నిర్మించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వం ని డిమాండ్ చేశారు .ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన చట్టాలు తెచ్చి శిక్షలు పట్టిన తరం చేయాలని ఆయన కోరారు స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినా మహిళలు ఒంటరిగా తిరిగి పరిస్థితి లేకపోవడం బాధాకరమన్నారు.

# మహానాడును జయప్రదం చేయండి

**టిడిపి సమన్వయకర్త రితేష్ రెడ్డి**



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** కడపలో ఈనెల 27, 28, 29వ తేదీలలో జరిగే మహానాడు ను జయప్రదం చేయాలని బద్వేల్ నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త రితేష్ రెడ్డి నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పోరుమామిళ్ల మండల స్థాయిలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్త లతో శనివారం సిసిఆర్ కాంప్లెక్స్ లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమా వేశంలో రితేష్ రెడ్డి మాట్లాడుతూ కడపలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన మహానాడు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ఛాలెంజ్ గా తీసుకొని అధిక సంఖ్యలో పాల్గొని బద్వేల్ నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో ఉంచాల న్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహానాడుకు సభకు భారీగా తరలిరండి

**తెదేపా ఇన్చార్జి రితీష్ కుమార్ రెడ్డి**

**కలసపాడు,మేజర్‌న్యూస్:** మండలంలోని స్థానిక తెదేపా పార్టీ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఈనెల 29న జరిగే మహానాడు భారీ బహిరంగ సభకు జన సమీకరణ పై సమీక్ష సమావేశం బద్వేల్ తెదేపా ఇన్చార్జి రితీషకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది ఈ సమావేశానికి పార్టీ పరిశీలకులుగా పత్తిపాటి నియోజకవర్గం నుంచి పరిశీలకులు వచ్చారు ఈ సందర్భంగా రితీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బద్వేల్ తాలూకాలో ఏ కార్యక్రమం మొదలు పెట్టాలన్న కలసపాడు లోనే పెట్టాలన్నది మా తాతగారైన మాజీ మంత్రివర్యులు వీరారెడ్డి కోరిక మేరకు ఇక్కడి నుంచే మొదలు పెడుతూ ఉన్నాము నాటి పాదయాత్ర నుంచి ఇప్పటివరకు కలసపాడులో జనాలు తండోపతండాలుగా వస్తున్నారు అదేవిధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి మన జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నెలకొల్పబడిన మహానాడు కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలంటే బద్వేల్ తాలూకా నుండి సుమారుగా 25 వేల మంది జనాలని సభకు తీసుకువెళ్లాలని కావున ప్రతి గ్రామం నుంచి యువకులు మరియు తెదేపా అభిమానులు కార్యకర్తలు భారీగా తరలిరావాలని బద్వేల్ అంటే పాత రోజులు గుర్తుకు రావాలని ఆయన కలసపాడు కార్యకర్తలు ఉద్దేశించి తెలియజేశారు అంతేకాకుండా ఇఫ్ ఇరిగేషన్ ద్వారా తెలుగు గంగ నీటిని చెరువులకు నింపడం రా చెరువు నీటిని తీసుకురావడం తదితర వాటిపై మహానాడులో చర్చించి తీసుకురావాలంటే భారీగా బద్వేల్ తాలూకా నుంచి జన సమీకరణను మన అధినేతకు తెలియపరచాలన్నారు.

# పటిష్టంగా రేషన్ పంపిణీ చేయాలి

**డీలర్లకు సూచించిన తహశీల్దార్**



**రాజుపాళెం,మేజర్‌న్యూస్ :**గ్రామాలలో చౌక దుకాణాల ద్వారా పంపిణీ చేసే రేషన్ బియ్యాన్ని పటిష్టంగా పంపిణీ చేయాలనితాహశీల్దార్ జి.వెంకటేశ్వర్లు డీలర్లకు సూచించారు శనివారం తాహశీల్దార్ కార్యాల యంలో మండలంలోని చౌక దుకాణాల డీలర్లతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా తాహశీల్దార్ మాట్లాడుతూ ఇంటి వద్దకే నిత్యవసర సరుకులు పంపిణీ చేసే ఎండియు వాహనాలను రద్దు చేసిన నేపథ్యంలో చౌక దుకాణాల డీలర్లు ప్రజలకు ఎటువంటి ఆటంకం లేకుండా పంపిణీ కార్యక్రమం ఉండాలన్నారు ప్రతి నెల 1 తేదీ నుండి 15 తేదీ వరకు చౌక దుకాణాల ద్వారా నిత్యవసర సరుకుల పంపిణీ ఉదయం 7 గంటలకే ప్రారంభించాలని సూచించారు 65 ఏళ్లు దాటిన వారు దివ్యాంగులు చౌక దుకాణాల వద్దకు రాలేనివారికి డీలర్లు ఇంటి వద్దకే నిత్యవసర సరుకుల పంపిణీ చేయాలన్నారు అలాగే రేషన్ కార్డులో సభ్యులవిభజన కు సేవా రుసుం రూ48 కొత్త రైస్ కార్డు కార్డు నందు సభ్యుల చేర్పులు ఇతర సేవలకు రూ24 చెల్లించాలన్నారు ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఆర్. హుస్సేన్ రెడ్డి గ్రామ రెవెన్యూ అధికారులు చౌక దుకాణాల డీలర్లు పాల్గొన్నారు.

# యోగ మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ తరగతులు



**కడప - మేజర్‌న్యూస్:** జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో యోగాంధ్ర 2025 క్యాంపెన్ లో భాగంగా యోగ మాస్టర్ ట్రైనర్ల శిక్షణా తరగతులు జరిగాయి. శనివారం స్థానిక మున్సిపల్ స్టేడియంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగ ఢిల్లీ ఆధ్వర్యంలో వర్చువల్ విధానంలో మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. యోగాతో మెరుగైన జీవనానికి దోహదపడే విధంగా మాస్టర్ ట్రైనర్లకు యోగాసనాలపై మెలకువలను నేర్పించారు. ఈ కార్యక్ర మాన్ని ఉదయం నుంచి సాయంత్రం వరకు మూడు విడతల్లో శిక్షణా తరగతులు నిర్వహించగా ఇందులో ఉదయం తొమ్మిది నుంచి పది గం. మధ్య జరిగిన శిక్షణ తరగతిలో 57 మంది యోగ మాస్టర్ ట్రైనర్లు పాల్గొ న్నారు. సాయంత్రం మూడు నుంచి నాలుగు గం. మధ్య శిక్షణ తరగతిలో 32 మంది పాల్గొనగా, నాలుగు నుంచి ఐదు గం .మధ్య జరిగిన శిక్షణ తరగతిలో 33 మంది పాల్గొన్నారు. మొత్తంగా మూడు శిక్షణా తరగతుల్లో 122 మంది యోగ మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ అందించారు. అలాగే నెహ్రూ పార్కు నందు యోగా డే ప్రోటోకాల్ కార్యక్రమాన్ని నిర్వహించి 120 మందికి యోగాసనాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ డి ఓ అధికారి నాగార్జున రెడ్డి, ఆయుష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ మురళి బాబు, యోగా మాస్టర్ ట్రైనర్స్, తదితరులు పాల్గొన్నారు.

# వెబ్ సైట్‌లో ప్రధానోపాధ్యాయు జాబితా

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి కడప జిల్లా లోని 124 మంది జిల్లా పరిషత్, 5 మంది మునిసిపల్ కార్పోరేషన్ మరియు 3 మంది మునిసిపాలిటీ ప్రధానోపాధ్యాయులు ఆన్లైన్ లో సమర్పించిన బదలీల అప్లికేషన్లు అప్రూవ్ చేసిన జాబితాను జిల్లా విద్యాశాఖాధికారి అంతర్జాలము www.kadapadeo. మరియు CSE వెబ్సైటు నందు ఉంచడమైనది. కావున ప్రధానోపాధ్యాయులు జాబితా పరిశీలించుకొను టకు డౌన్లోడు చేసుకొనగలురు అని జిల్లా విద్యాశాఖాధికారి డా. యస్. షంషుద్దీన్ తెలియచేయుచున్నారు.

# సీఎం పర్యటనకు భద్రతా ఏర్పాట్లు పటిష్టం

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**
**విమానాశ్రయం నుండి పబ్బాపురం వరకు భద్రతా ఏర్పాట్ల పరిశీలన**



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** ఈ నెల 26 నుండి 29 వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనకు అన్ని రకాలుగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. శనివారం రాత్రి కడప నగర సమీప ప్రాంతాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జేసీ అదితిసింగ్, కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి, సీఎం ప్రోగ్రాం కో.ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు లతో కలిసి పరిశీలించారు. ముందుగా కడప విమానాశ్రయం తోపాటు పబ్బాపురం సమీపంలో ముఖ్యమంత్రి బహిరంగ సభ నిర్వహించే ప్రాంతాలను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సభాస్థలి ప్రాంతంలో భద్రతా ఏర్పాట్లు, ప్రోటోకాల్ నిబంధనల మేరకు పాటించాల్సిన పలు ప్రాంతాల్లో నియమాలపై అధికారులకు సూచనలు, సలహాలు జారీచేశారు. ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాల్లో పాల్గొనే అధికారులంతా ప్రోటోకాల్ మేరకు బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. కడప ఎయిర్ పోర్టు నుండి ముఖ్యమంత్రి ప్రయాణించే రోడ్డు మార్గం వెంట ప్రోటోకాల్ మేరకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బద్వేలు, కడప ఆర్డీఓలు చంద్రమోహన్, జాన్ ఇర్విన్, విద్యుత్, ఆర్ అండ్ బి, పీఆర్ శాఖల ఇంజనీర్లు, రెవెన్యూ, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తీవ్రమైన మానసిక రుగ్మత గురించి అవగాహన

**డాక్టర్ ఎన్ కవిత**




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి నుండి వచ్చిన మానసిక ఆరోగ్య నిపుణులు డాక్టర్ ఎన్. కవితా ప్రసన్న. శనివారం దువ్వూరు ఆసుపత్రి నందు తీవ్ర మైన మానసిక రుగ్మత పైన ఆశా కార్యకర్తలకు అవగహన కల్పించారు. స్కిజో ఫ్రినియా అనేది తీవ్రమైనమానసిక రుగ్మత అది మెదడు అంతరాయం కలిగిస్తూ జ్ఞాపక శక్తి జోక్యం చేసుకుంటుంది దానివల్ల రోజువారి జీవితం కష్టంగా మారుతుంది ఇది ప్రాణాంతకం కాదు. కానీ ప్రమాదకరమైన ప్రవర్తనకు దారి తీయవచ్చు. మూడింట ఒక వంతు మందిలో లక్షణాలు కాలక్రమేనా తీవ్రమవుతాయి పది శాతం మంది ఆత్మహత్య చేసుకుంటారు అందువల్ల సక్రమంగా చికిత్స చేయిస్తూ జాగ్రత్తగా కనిపెట్టుకొని ఉండాలి. అటువంటి వాళ్ళు ఎవరైనా ఉంటే సోమవారం, బుధవారం శుక్రవారం జిల్లా ఆసుపత్రి ప్రొద్దుటూరు నందు ఓపికి వస్తే ఉచిత ము గా అవస రము అయిన వారికీ మందులు, కౌన్సిలింగ్ ఇస్తాము అని అన్నారు. ప్రతి నెల మూడవ గురువారం దువ్వూరు ఆసుపత్రి కి వస్తాను అని చెప్పారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ రోషిణి సూపెర్వైసోర్లు రాజగోపాల్, సువర్ణ, ఆసుపత్రి సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# చౌక దుకాణాల నుంచే రేషన్ పంపిణీ

**డీలర్ల సమావేశంలో - తహశీల్దార్ శ్రీవాణి**

**వల్లూరు,మేజర్‌న్యూస్:** వచ్చేనెల జూన్ ఒకటవ తేదీ నుంచి గ్రామాల్లోని చౌక దుకాణాల ద్వారా నిత్యవసర సరుకులు ప్రజలకు అందించాలని తహశీల్దార్ శ్రీవాణి డీలర్లకు సూచించారు, శనివారం తాహశీల్దార్ కార్యాలయంలో చౌక దుకాణాల డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా తాహశీల్దార్ మాట్లాడుతూ రేషన్ కార్డుదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిత్యవసర సరుకుల పంపిణీ చౌక దుకాణాల వద్ద సజావుగా జరగాలన్నారు, వృద్ధులు దివ్యాంగులు చౌక దుకాణాల వద్దకు రాలేని వారికి ఇంటి వద్దకే డీలర్లు నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలన్నారు, రేషన్ బియ్యాన్ని ఖచ్చితమైన తూకాలతో లబ్ధిదారులకు అందించాలన్నారు, ఇంటి వద్దకే సరుకులు పంపిణీ చేసే ఎం డి యు వాహనాల రద్దు కారణంగా చౌక దుకాణాల వద్ద నిత్యవసర సరుకులు పంపిణీ ఏర్పాట్లు చేశామన్నారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మమ్మ, ఆర్ఐ సందీప్, గ్రామ రెవెన్యూ అధికారులు మండలంలోని చౌక దుకాణాల డీలర్లు పాల్గొన్నారు..